## వందల ఎకరాల్లో నష్టం

(మొదటి పేజీ తరువాయి..)

కలుపు నివారణ మందు ఇవ్వమని అడుగుతే కొత్తగా వచ్చిన మందును ఇచ్చాడని తెలిపారు. దుకాణం యాజమాని చెప్పినవిధంగా పొలానికి కలుపు మందు పిచికారి చేయగా పొలం మొత్తం చనిపోయినట్లు తెలిపారు. గ్రామంలోని పలువురు రైతులకు చెందిన 16 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని ప్రతి ఏడాది వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నాని జానిమియా తెలిపారు. ఈ ఏడాది కూడ పొలం కౌవులకు తీసుకుని నాట్లు వేసినట్లు తెలిపారు. నాటు వేసి న 25రోజుల తర్వాత కలుపు పెరగటంతో ఎప్పటిలాగానే కలుపు మందుకోసం స్థానిక ఫర్టిలైజర్ దుకాణానికి వెళ్లగా యజమాని ఇచ్చిన మందును తెచ్చి పిచికారి చేయగా రెండురోజుల్లో కలుపుతో పాటు పొలం మొత్తం చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దుకాణం యజమానికి పరిస్థితి చెప్పగా పట్టించుకోకుండా నీయ ష్టమైనచోట పిర్యాదు చేసుకోమని అంటున్నారని ఆయన ఆరోపించారు. జరిగిన విషయాన్ని మండల వ్యవసాయ అధికారికి పిర్యాదు చేసినట్లు తెలిపారు. 16 ఎకరా ల్లో పొలం చనిపోవటంతో చాలా నష్టపోయానని, ఇప్పుడు మళ్లి నాటు వేసుకునే అవకాశం కూడా లేదని పేద కుటుంబానికి చెందిన తాను కౌవులు చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటుండగా ఈవిధంగా జరగటంతో ఏం చేయాలో పాలుపోవటంలేదని రైతు జానిమియా వాపోయాడు, తనతో పాటు పలువురు రైతులు ఈమందును చల్లి నష్టపోయారని చనిపోయిన తన పొల్లాన్ని అధికారులు పరిశీలించి నష్టపరిహారం చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

**వ్యవసాయ అధికారి వివరణ:**

ఈవిషయంపై మండల వ్యవసాయ అధికారి ప్రియతమకుమార్ మాట్లాడుతు కల్మల్చెర్వులో కలుపుమందు పిచికారి చేస్తే పొలం చనిపోయిన విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. రైతు జానిమియా పొలాన్ని మంగళవారం ఆయన పరిశీలిస్తామని తెలిపారు. కొన్ని సందర్బాలలో చలి తీవ్రత ఎక్కువగా సమయంలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకునే అవకాశం కూడా ఉంటుందని కలుపు మందు చల్లితే పొలం చనిపోయిన విషయాన్ని శాస్ర్తీయ ంగా తెలుసుకునే టెక్నాలజి మండల స్థాయిలో ఉండదని తెలిపారు. ఏది ఏమైనప్పటికి పొలాన్ని పరిశీలించిన అనంతరం దానిని వ్యవసాయ ప్రయోగశాలకు పంపి ంచిన అనంతరం వచ్చిన నివేదిక ఆధారంగా విషయం తెలుస్తుందన్నారు. ఇలాంటి సమయాల్లో ఆగ్రామమిన్ మాక్స్ 17,17,17, తో పాటు 19,19,19 మందును పిచికారి చేయటం ద్వారా రికవరి చేసుకునే అవకాశం ఉంటుందని ఈమందును వెంటనే పిచికారి చేయాలని రైతులకు సూచించినట్లు తెలిపార్పు. ఒకవేళ కలుపుమందుతోనే పొలానికి నష్టం జరిగితే విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## ఫోకస్ అంతా ఖమ్మం సభపైనే

(మొదటి పేజీ తరువాయి..)

కెసిఆర్ 2022, అక్టోబర్ 5న రాష్ట్ర స్థాయిలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చు చేస్తూ లేఖను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపారు. పరిశీలించిన ఎన్నికల సంఘం బిఆర్ఎస్‌గా మార్చు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. టిఆర్ఎస్ బిఆర్ఎస్‌గా ఏర్పడిన తరువాత మొదటి బహిరంగ సభ ఈ నెల 18న ఖమ్మంలో భారీ జనంతో జరపాలని సిఎం కెసిఆర్ నిర్ణయించగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గ్రామ స్థాయి నుండి పార్టీ శ్రేణులు జనాన్ని తరలించే పనిలో నిమగ్నమయ్యారు. 2001, నవంబర్ 17న భారీ జనంతో ఖమ్మంలో ప్రజాగర్జన సభ ముఖ్యమంత్రి కెసిఆర్ నిర వ్వహించారు. సదరు సభ విజయవంతమైంది. ఈ క్రమంలోనే తిరిగి ఖమ్మం సభను మరింత విజయవంతం చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ఖమ్మంకు సరిహద్దుగా ఉన్న సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల నుండి అధిక సంఖ్యలో జనాన్ని తరలించేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, మండల స్థాయిలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. అంతే కాకుండా నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల నుండి కూడా జనాన్ని తరలించనున్నారు. దేశ రాజకీయాలను ప్రభావితం చేసేలా ఖమ్మం సభ నిర్వహించాలని కృతనిశ్చయంతో కెసిఆర్ ఉన్నట్లు పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. ఖమ్మం సభ దేశ రాజకీయాలను మలుపు తిప్పుతుందంటున్నారు. ఖమ్మం సభ సాక్షిగా పలు రాష్ట్రాల నుండి బిఆర్ఎస్‌లో చేరికలు ఉంటాయని సమాచారం. అ ంతే కాకుండా తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, ఒడిస్సా రాష్ట్రాల బిఆర్ఎస్ శాఖల అధ్యక్షులను ప్రకటించే అవకాశం ఉందని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. పలు రాష్ట్రాల కీలక నేతలు కూడా సభకు హాజరు కానున్నారు. వామపక్షాలైన సిపిఎం, సిపిఐ కూడా బిఆర్ఎస్ వెంటే ఉండడంతో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు సభకు హాజరుకానున్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సభకు హాజరవుతున్నట్లు సమాచారం, ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న ఖమ్మం సభ విజయవంతానికి పార్టీ శ్రేణులంతా సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఈ సభ ద్వారా ముఖ్యమంత్రి కెసిఆర్ ఏ ఏ ప్రకటనలు చేయనున్నారో ప్రతి ఒక్కరు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు.

# కంటివెలుగు నిర్వహణలో ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలి



## - జిల్లా కలెక్టర్ అనుదీప్

కొత్తగూడెం, జనవరి 16 - ప్రభాతవార్త: కంటివెలుగు కార్యక్రమం నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కంటివెలుగు కార్యక్రమం ఈ నెల 18వ తేదీన సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఖమ్మంలో ప్రారంభిచనున్నారని, తదుపరి 19వ తేదీన జిల్లాలో ప్రారంభం అవుతుందని అన్నారు. కార్యక్రమం నిర్వహణ గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు ప్రత్యేకంగా టీములను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలో 7.90 గంటల మంది 18 సంవత్సరాలు పైబడిన వారు ఉన్నారని, వారందరికీ కంటిపరీక్షలు నిర్వహిం చేలా చూడాలన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో కంటివెలుగు టీములు పర్యటించి కంటి పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. 37 గ్రామీణ ప్రాంతాల్లోను, 11 పట్టణ ప్రాంతాల్లోను టీములను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమం నిర్వహణపై ప్రజల నుంచి సలహాలు, ఫిర్యాదులు స్వీకరించేందుకు కలెక్టరేట్‌లో 08744-241950, వైద్యాధికారి కార్యాలయంలో 08744-246655 నంబర్‌తో కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో శిరీష, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.



## రామయ్య సేవలో ప్రముఖులు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త: ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ప్రొఫెసర్ దీపాంకర్, వారి బృందం సంక్రాంతి పండుగ పర్వదినం పురస్కరించు కుని భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం స్వామి వారి దర్శనానికి వచ్చిన ప్రొఫెసర్ల బృందానికి దేవస్థానం పర్యవేక్షకులు స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠం వద్ద పూజలు చేసిన అనంతరం స్వామివారి గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం లక్ష్మీ తాయారు అమ్మవారిని, ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు వారికి స్వామి వారి శాలువాలతో సత్కరించి స్వామి వారి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ప్రొఫెసర్ల బృందం భద్రాచలం పట్టణంలోని సాయిబాబా మందిరమును, ముత్యాలమ్మ తల్లి మందిరమును దర్శించుకున్నారు. సాయిబాబా మందిరానికి వచ్చిన ఈ బృందానికి దేవస్థానం సభ్యులు ఘనంగా స్వాగతం పలికి, స్వామి వారి, అమ్మవారి వస్త్రాలను, తీర్థప్రసాదాలను అందించారు. ప్రొఫెసర్ల బృంద ము సభ్యులు దీపాసిన్ బి.సాయి, దుర్గేష్‌ప్రసాద్‌సాహూ, నిషాకర్ సాహూ, శశాంక శేఖర్ పండ, కత్తి శ్రీనివాసరావు, సాయిబాబా దేవస్థానం సభ్యుడు వెంకటేశ్వర్లు, భద్రాచలం ఏటిడివో నర్సింగ్‌రావు, పీఈ సిసి గణేష్ పాల్గొన్నారు.

## కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నల్లగొండప్రతినిధి, 16జనవరి, ప్రభాతవార్త: కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధుల సహకారంతో విజయవంతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీష్‌రావు అధికారులను ఆదేశించారు. సోమవారం మంత్రి ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుంచి డిజిపి అంజనీ కుమార్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వి, కమీషనర్ శ్వేతలు హైద్రాబాద్ బిఆర్‌కె భవనం నుండి కంటివెలుగు క్యాంపుల నిర్వహణపై జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధుల సమన్వయంతో అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ శాఖ తగిన బద్రత కల్పించాలని అన్నారు. జనవరి 18న ఖమ్మంలో ముఖ్యమంత్రి లాంచనంగా ప్రారంభిస్తారని,జిల్లాల్లో 19న ఉదయం 9గంటలకు మంత్రులు,ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు,గ్రామ మండల ప్రజా ప్రతినిధులవరి పరిధిలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని అన్నారు. జిల్లాల్లో ఉన్న వైద్య బృందాలు డిఎంహెచ్‌వో ప్రతి బృందం సకాలంలో క్యాంపుల నిర్వహించేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు.క్యాంపులు విజయవంతం అయ్యేలా పంచాయితీ కార్యదర్శులు, అంగన్వాడీ, ఆశా, ఆర్‌పిలు, ఏపీవోలను భాగస్వామ్యం చేయాలని, క్యాంపు నిర్వహణ ముందస్తు సమాచారం ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని , ప్రజల రద్దీని బట్టి షెడ్యూల్ ఏర్పాటుచేయాలని అన్నారు.ప్రతి రోజు క్యాంపుల నిర్వహణ డిఎంహెచ్‌వో, ఇతర అధికారులు తనిఖీ చేయాలని మంత్రి ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటివెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నందున కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, క్యాంపులకు వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాల కల్పించాలని అన్నారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా, అదనపుఎస్‌పి ప్రసాద్‌రావు, డిఎంహెచ్‌వో డా.కొండల్‌రావు,మున్సిపల్ కమీషనర్ డా.కెవి రమణాచారి, డిఆర్‌డివో కాళిందిని,డిపివో విష్ణువర్ధన్‌రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి

అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు మాజీ చైర్మన్ గండూరి ప్రకాష్, నాయకులు కక్కిరేణి నాగయ్య, భరత్, శ్రీనివాస్‌గౌడ్, వ్యకల్‌లాల్, లింగానాయక్, శోభన్ తదితరులు పాల్గొన్నారు

## కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని సోమవారం కలెక్టర్ పరిశీలించారు. కంటి పరీక్షలకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు , సిబ్బందికి సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా మొత్తం 74బృంధాలను నియమించి వారి శిక్షణ పూర్తి చేసి అవసరమైన మెటీరియల్ అందజేశామని తెలిపారు. ఎక్కడా ఏరోజు కార్యక్రమం ఆగిపోకుండా చూసేందుకు 45బృందాలను రిజర్వులో ఉంచినట్లు చెప్పారు. కార్యక్రమం సజావుగా సాగేందుకుఅన్ని చర్యలు తీసుకున్నామని , ప్రజలకు ముందుగా సమాచారం అందివ్వడం, క్యాంపు వివరాలు అందించాలని, ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు అందజేయడం జరుగుతుందన్నారు.అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమం విజయవంతం చేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా,మున్సిపల్ కమీషనర్ కెవి రమణాచారి,డిఎంహెచ్‌వో కొండల్‌రావు, డిప్యూటి డిఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకొని వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకొని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సే న ఆరాధన, పుణ్యాహావచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కట్టంగూర్, జనవరి 16 ప్రభాతవార్త



హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన మండల శివారులో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి కట్టంగూర్ ఎస్ఐ దాచేపల్లి విజయ్‌కుమార్ అందించిన వివరాల ప్రకారం సోమవారం తెల్లవారు జామున విజయవాడకు చెందిన వలిశెట్టి సాయిసందీప్ తన స్నేహితుడైన రాకేష్(27) తో కలిసి హైద్రాబాద్ నుంచి విజయవాడకు పల్సర్‌బైక్‌పై వెళ్తుండగా కట్టంగూర్ సమీపంలోని ఎన్‌టిఆర్ నగర్‌కు చేరుకునేసరికి రోడ్డుపక్కనే ఉన్న డివైడర్‌ను గట్టిగా ఢీకొట్టడంతో బైక్‌తోపాటు వాహనంపైవున్న ఇద్దరుకు అక్కడే పడిపోయారు. పల్సర్‌బైక్ వెనుకాలవున్న రాకేష్ అక్కడికక్కడే మృతిచెందగా, బైక్‌నడిపిన సందీప్ గాయాలు తగిలినప్పటికీ బైక్‌వేసుకుని పారిపోయాడు. ఈ విషయమై ఎన్‌టిఆర్‌నగర్ గ్రామస్తులు అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ డి.విజయ్‌కుమార్ తెలిపారు.

## 108 అంబులెన్స్ సర్వీసును ఉపయోగించుకోవాలి

బీబీనగర్, జనవరి 16 ప్రభాతవార్త



జిల్లా ఇఎంఇ శ్రీనివాస్ 108, 102 అంబులెన్స్‌లను సోమవారం తనిఖీలు చేశారు. దీనిలో భాగంగా బీబీనగర్, భువనగిరి, యాదగిరిగుట్ట 108,102 అంబులెన్స్‌ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రతి ఒక క్రూ ఎమర్జెన్సీ సమయంలో 1085 అంబులెన్స్ సేవలు వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 102 డిఆర్ఓ కాశీనాధ్, ఇఎం టిలు సాలయ్య, రాంబాబు, రవికుమార్, పైలట్స్‌లు నరేష్ వర్మ, శాంతి కుమార్, రాఘవేంద్ర, ప్రభాకర్ తదితరులున్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

గుండాల, జనవరి 16 ప్రభాతవార్త



బిజెపి మండల పార్టీ ఆద్వర్యంలో తురకలశాపురం, గంగాపురం గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బద్దుల సోమక్క, జమాలాబి కుటుంబాలకు ఆలేరు మాజీ మార్కెట్ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ సహకారంతో రూ.ఐదు వేల చొప్పున సమకూర్చిన నగదును మృతుల కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుల మరాటి బీరప్ప, దళితమోర్చ మండల అధ్యఓలు నాగన్నలు మాట్లాడుతూ పడాల శ్రీనివాస్ ఆర్థిక సహాయం చేయడం కోసం ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఆపద కాలంలో అప్పన్న హస్తం అందించి నిలువ నీడలేని నిరుపేదల కుటుంబాలకు చేయూతనందిస్తూ ధైర్యం నింపడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం ఆలేరు కో-కన్వీనర్ పింగళి విజయ, నాయకులు గొల్లపల్లి సురేష్, బుక్క శేఖర్, చంద్రగిరి యాదయ్య, కాలి శ్రీను, ఆల్వాల ప్రశాంత్ తదితరులున్నారు.

## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మర్రిగూడ, జనవరి 16 ప్రభాతవార్త

సదరం దృవీకరణ పొందాలనుకునే దివ్యాంగులు గతంలో స్లాట్ బుకింగ్ చేసుకున్న ప్రకారం ఈ నెల 19, 24, 31 తేదీలలో వారికి కేటాయించిన సమయానుసారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించే వైద్య పరీక్షలకు హాజరు కావాలని తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# వందే భారత్ రైలులో ప్రయాణించిన బీజేపీ నాయకులు

ఆలేరుటౌన్, జనవరి 16, ప్రభాతవార్త:



సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వరకు ప్రవేశపెట్టిన వందే భారత్ రైల్లో ఆలేరు బీజేపీ నాయకులు బందెల సుభాష్ తునికి దశరథ వద్దేమాన్ కిషన్ సోమవారం వరంగల్ వరకు ప్రయాణించి చక్కని అనుభూతిని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందే భారత్ రైలు సాంకేతికపరంగానే కాకుండా సౌకర్యాలలో కూడా మెండుగా ఉందని గత ప్రభుత్వాల కంటే మోడీ ప్రభుత్వం దేశ అభివృద్ధిలో సాంకేతికంగా ఎంతో ముందుకు పోతుంది అనడానికి చక్కని ఉదాహరణగా ఉందని వేగవంతమైన నేటి ప్రజా జీవితంలో సమయం ఎంతో విలువైనది అలాంటి సమయాన్ని ఆదే చేసే విధంగా ఈ రైలు వేగంగా గమ్యస్థానం చేరుకునేగా రూపొందించడం హర్షించదగిన విషయమని అన్నారు. ఈ రైలులో విలాసవంతమైన విశాలమైన సీట్లు ఎల్‌ఈడీ స్క్రీన్ ప్రయాణించే వారికి రైలు సిబ్బందితో రిజర్వేషన్ చేసుకున్న సీటు వరకు టీ స్నాక్ బోజనం ఉచితంగా అందించుతున్నాయని పూర్తిగా సెన్సార్ డోర్లు ఎంతో శుభ్రమైన టాయిలెట్లు తదుపరి వచ్చే స్టేషన్ వివరాలు తెలిపే విధంగా ఇంకా ఎన్నో సౌకర్యాలు ఉన్నాయని తెలుగు రాష్ట్రాల మధ్య పరుగులు పెడుతున్న ఈ రైలును ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఎంతో ఆధునికంగా రూపొందించిన ఈ రైలు సాంకేతిక నిపుణులకు ప్రజల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ వారు కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు.

## సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలి

కట్టంగూర్, జనవరి 16, ప్రభాతవార్త



పురాతన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించే లక్ష్యంతో శ్రీరామ సేవా సమితి కృషి చేస్తుందని ఆ సంస్థ అధ్యక్షుడు మూడుదుడ్ల సాయినాథ్ అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో కట్టంగూరు మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేశారు. అనంతరం విజేతలకు సంస్థ అధ్యక్షులు తల్లి తండ్రులైన మూడుదుడ్ల ఆంజనేయులు కళావతి చేతులమీదుగా బహుమతులను అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన పొడిచేటి రాజేశ్వరికి రూ.5016లు,రెండో బహుమతిని ఆకుల పవిత్ర, మాచర్ల లతలకు రూ.2016 చొప్పున బహుమతులు అందజేశారు.శ్రీరామ సేవాసమితి ఆధ్వర్యంలో సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించే కార్యక్రమాలతోపాటు త్వరలో సామాజిక సేవా కార్యక్రమాలను కూడా విస్తృతంగా చేపట్టనున్నట్లు సాయినాథ్ తెలిపారు.ఈకార్యక్రమంలో సంస్థ సభ్యులు పోలగాని నరసింహ, నర్సింగ్ సంతోష్, పాలకూరి వెంకన్న పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య రక్షణకే క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటు : శ్రీ సత్యసాయి ట్రస్టు స్వామీజీ

బీబీనగర్, జనవరి 16 ప్రభాతవార్త



జుపజలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ సమాజం ఆరోగ్యంగా ఉంటుందని, ఇదంతా నిరూపిత సత్యం అని శ్రీ సత్యసాయి ట్రస్టు సా ్వమిజీ పేర్కొన్నారు. బీబీనగర్‌లో శ్రీ సత్య సాయి ట్రస్టు ఆద్వర్యంలో ఏర్పాటు చేయనున్న క్యాన్సర్ ఆస్పత్రికి భూమిపూజ నిర్వహించిన అనంతరం జరిగిన సమావేవంలో స్వామిజీ మాట్లాడుతూ క్యాన్సర్ ఆస్పత్రిలో 50 పడకలతో ప్రారంభిఒంచి దినదినాభివృద్ధి చేసి ప్రజలకు సేవలు అందిం చాలన్న ఆలోచనతో క్యాన్సర్ ఆస్ప త్రి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. క్యాన్సర్ ఆస్పరతిలో క్యాన్సర్‌కు సంబంధించిన విభాగాలతో పాటు ఇతర విభాగాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొ న్నారు. క్యాన్సర్ ఆస్పత్రితో పాటు ప్రజలకు ఆధ్యాత్మిక రక్షణ కల్పించే విధంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి ప్రజలకు పూర్తి ఆరోగ్యాన్ని ప్రసాదించాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఏ ఒక్కరు కూడా క్యాన్సర్‌తో బాధపడకుండా వారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు ప్రజలను చైతన్య పరచడంతో పాటు ఉచితంగా సేవలు అందించాలని భావనతో బీబీనగర్‌లో క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటు చేయనున్నట్లు స్వామిజీ తెలి పారు. ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ మాట్లా డుతూ బీబీనగర్‌లో శ్రీ సత్యసాయి ట్రస్టు ఆద్వర్యంలో క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటు ఒక దైవ కార్యమన్నారు. శ్రీ సత్యసాయి ట్రస్టు ఆద్వర్యంలో బీబీనగర్‌లో క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటుకు ఏ ఆటంకం తెలుపకుండా చకచక పనులు జరుగడం ఇదంతా భగ వంతుని కృషి అన్నారు. ఎమ్మెల్యే పైల్య శేఖర్‌రెడ్డి సహకారంతో క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటుకు శ్రీ సత్యసాయి ట్రస్టు వారికి తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు గోరుగంటి బాలచందర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, సత్యసాయి ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం : ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్

బీబీనగర్, జనవరి 16 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం మన ఊరు, మనబడి కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని రాయరావుపేట గ్రామం లోని ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నమోదు హాజరు కోనసాగించడంతో పాటు దశల వారీగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి విద్యార్థుల అభ్యా సన సామర్థ్యాన్ని ప్రవేశపెట్టి విద్యార్థుల అభ్యాసన సామార్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు మౌళిక వస్తువుల ఏర్పాటు మన ఊరు మనబడి కార్య క్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని సందర్శించి జిమ్‌తో ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. గ్రామంలో ఇటీవల మృతి చెందిన బండ పోచమ్మ కుటుం బాన్ని పరమార్శించి రూ.పది వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు బొర్ర సంతోష రమేష్, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని బునాదిగాని కాలువలో గత 22 రోజులుగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో గుర్రపు డెక్క తొలగింపు పనులను ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గోదళ్ల బాలరాజుగౌడ్, రైతులు తదితరులున్నారు.

# తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ముగ్గులు ప్రతీకలు

**మునగాల, జనవరి 16 ప్రభాతవార్త**

తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ముగ్గులు ప్రతీకలని సర్పంచ్ లొడంగి సంజీవ్, మాజీ జడ్పీటీసి కోల ఉపేందర్‌రావు అన్నారు. మండల పరిధిలోని తాడ్వాయిలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పటీలకు ముఖ్య అతిధులుగా హాజరై విజేతలకు బహు మతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. సంక్రాంతి పండుగ ప్రకృతి పండుగ అన్నారు. సాంస్కృతిక అంశాలు, మానసిక, శారీరక ఉల్లాసానికి, ఆరోగ్యానికి, ఏకాగ్రతకు ఎంతో దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చిర్రా సైదులు, కార్యదర్శి కోల ఆంజనేయులు, ఉపసర్పంచ్ దేశగాని నాగమ్మ, వార్డు సభ్యులు రణబోతు యల్లారెడ్డి, కె. వెంకన్న, నాగమ్మ, పేరాల మౌనిక వెంకన్న, మాజీ సర్పంచ్ లక్యా నాయక్, కోట వెంకటేశ్వర్లు, సోమపంగు గోపి, లొడంగి సోమయ్య, రణబోతు వెంకటరెడ్డి, గట్టు వెంకటేశ్వర్లు,



ఆదూరి లచ్చయ్య, కొండమీది సాంబయ్య, లొడంగి సాయి, తంగెళ్ల నరేష్, జిల్లేపల్లి వంశీ, దేశగాని పాపయ్య, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## దేశ ప్రజలు ప్రశాంతంగా నిద్రిస్తున్నారంటే సైనికుల త్యాగాలే

**కోదాడ టౌన్, జనవరి 16 ప్రభాతవార్త**



ఘనంగా ఇండియన్ నేషనల్ ఆర్మీడే సందర్భంగా విశ్రాంత సైనికులు చెడపంగు జయరాజును ఘనంగా సన్మానించి ఆర్మీడే వేడుకలు నిర్వహించడం అభినందనీయమని డాక్టర్ బంకా వీరేందర్‌నాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సరిహద్దులో ఎండా, వాన, చలిని సైతం లెక్కచేయకుండా కుటుంబాలను వదిలి దేశ ప్రజల కోసం సేవ చేస్తున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. కోదాడ ప్రాంతాల నుండి వెళ్లి దేశ సరిహద్దుల్లో సేవ చేయడం ఎంతో గొప్పతనం అన్నారు. ఈ రోజు దేశంలో ప్రజలు ప్రశాంతంగా నిద్రపోతున్నారంటే వారు సరిహద్దుల్లో విధులు నిర్వహించడం వల్లనే అన్నారు. దేశ సరిహద్దుల్లో పహారా నిర్వహిస్తున్న ఆర్మీ ఉద్యోగానికి యువత ముందంజలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బంకా వెంకటరత్నం, మాతంగి ప్రసాద్, అమరబోయిన వెంకటరత్నం, మాతంగి సురేష్, అఖిల్, మాతంగి గగన్‌తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బహిరంగ సభకు యువత తరలిరావాలి

**కోదాడ టౌన్, జనవరి 16 ప్రభాతవార్త**

ఈ నెల 18న ఖమ్మం పట్టణంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా యువత తరలిరావాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్‌ఖాన్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ యువతకు పెద్దపీట వేస్తుందన్నారు. యువతకు అండగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఉన్నారని, ఆయన ఆదేశాల మేరకు యువత భారీ సంఖ్యలో తరలిరావాలన్నారు. దేశ రాజకీయాలకు నంది పలకనున్న ఈ భారీ బహిరంగ సభలో అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. యువతకు ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ అన్నారు. యువత స్వచ్ఛందంగా తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా సంక్రాంతి పర్వదిన వేడుకలు

**నడిగూడెం, జనవరి 16 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో సంక్రాంతి పర్వదిన వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్థానిక శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో భక్తులు పూజల్లో పాల్గొని భగవ ంతుని కృపకు పాత్రులయ్యారు. రత్నవరం, సిరిపురం, వేణుగోపాలపురం తదితర గ్రామాల్లోని ఆలయాలను భక్తులు సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. వాకిళ్లలో రంగు రంగుల ముగ్గులను వేశారు. కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందోత్సాహాలతో సంక్రాంతి వేడుకలను జరుపుకున్నారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పిల్లలు పతంగులను ఎగురవేస్తూ ఆనందించారు. భక్తులతో ఆలయాలు పోటెత్తాయి.

## పేటలో రెడ్ బకెట్ సీజ్

**సూర్యాపేట, జనవరి 16, ప్రభాతవార్త:**



పట్టణంలోని రామలింగేశ్వర టాకీస్ రోడ్‌లో గల రెడ్ బకెట్ బిర్యాని షాన్‌ను సోమవారం రోజు సీజ్ చేయడం జరిగింది. సాయిరాం అనే ఓ కస్టమర్ బిర్యానీ తీసుకువెళ్లి తినగానే వాంతులు అవ్వడంతో అతను మున్సి పల్ కమీషనర్‌కు పిర్యాదు చేశాడు. పిర్యాదు మేరకు కమీషనర్ పి. రామా నుజులరెడ్డి ఆదేశాల మేరకు సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, జనార్ధర్‌రెడ్డి, సిబ్బంది కొండేటి వెంకన్న, పిడమర్తి ప్రసాద్, రాజేష్ కలిసి షాప్‌ను పరిశీలించగా చికెన్ వాసన వొస్తుండటంతో షాపును సీజ్ చేయడం సోమవారం జరిగింది.

## క్రైస్తవులే లేని ప్రాంతంలో చర్చి నిర్మాణానికి యత్నం

### అడ్డగించిన గ్రామస్తులు

**అనంతగిరి, జనవరి 16 ప్రభాతవార్త**

ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించ తలపెట్టిన చర్చి నిర్మాణాన్ని గ్రామస్తులు అడ్డుకున్న ఘటన మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలోని రెండవ వార్డులో చోటుచేసుకుంది. గ్రామస్తులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. క్రైస్తవులే లేని తమ ప్రాంతంలో గ్రామానికి చెందిన సత్యం అనే వ్యక్తి ద్వారా గోల్‌తండా గ్రామానికి చెందిన ఫాస్టర్ ఒక ఇంటిని స్థానికుల నుండి కొనుగోలు చేశారు. వారు కొనుగోలు చేసిన పత్రాలలో ఆ ఇంటిని నివాస స్థలంగానే పేర్కొన్నారు. ఈ క్రమంలో గ్రామస్తులు కొందరు సత్యం ఇక్కడ చర్చి కట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని, ఈ ప్రదేశంలో చర్చి కట్టడం ద్వారా తమకు అంతరాయం కలుగుతుందని, తమ పిల్లల చదువులకు



ఆటంకం ఏర్పడుతుందని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ ఇంటికి సమీపంలోనే ముత్యాలమ్మ గుడి, రామాలయం ఉండడంతో ఆగ్రహించిన గ్రామస్తులు ఇక్కడ క్రైస్తవులు ఎవరూ లేకుండానే చర్చి అవసరం ఏముందని అసలు చర్చి నిర్మాణానికి అనుమతి ఉందా అని ప్రశ్నించారు. ఈ ఘటనపై స్పందించిన గ్రామపంచాయితీవారు నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

## గ్రంధాలయాల అభివృద్ధికి దాతలు సహకారం అభినందనీయం

**కోదాడ రూరల్, జనవరి 16 ప్రభాతవార్త**

గ్రంధాలయాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని మండల పరిధిలోని గణపవరం గ్రామ శ్రీ వరసిద్ది రంగనాయక గ్రంధాలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం గ్రంధాలయానికి దాత తెలంగాణ రాష్ట్ర డిజిపి విశ్రాంత లీగల్ అడ్వయిజర్ పొట్ట శేషయ్య రూ. 10 వేల విలువ గల పుస్తకాలను విరాళంగా అందజేసిన సందర్భంగా ఆయన దాతను అభినందిస్తూ మాట్లాడారు. గ్రామస్తులు గ్రంధాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రంధాలయంలో పుస్త క ప్రదర్శన నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పొట్టా విజయ కిరణ్‌కుమార్, దేవాలయ చైర్మన్ కామిశెట్టి నర్సింహారావు, జాబిశెట్టి చంద్రమౌళి, ఇర్ల సీతారాంరెడ్డి, పాపిశెట్టి సత్యం, ఇర్ల నారపరెడ్డి, ఇర్ల గోపిరెడ్డి, కాసాని శ్రీనివాస్‌రావు, జాబిశెట్టి శ్రీనివాసరావు, అంచూరి చిన్న వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**మునగాల, జనవరి 16 ప్రభాతవార్త**



మండల పరిధిలోని నర్సింహులగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1992-97 విద్యా సంవత్సరంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల అభినందన సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన నాటి గురువర్యులను ముఖ్య అతిధులుగా ఆహ్వానించి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నాటి జ్ఞాపకాలను వివరించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. సుమారు 25 సంవత్సరాల క్రితం విద్యనభ్యసించిన విద్యార్థులందరూ ఒకే వేదికపై కలుసుకోవడం మాటల్లో చెప్పలేని సంతోషాన్ని కలిగించిందని విద్యార్థులు ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో నాటి గురువులు శివాజీ లక్ష్మారెడ్డి, బుచ్చిరెడ్డి, అంజయ్య, పూర్వ విద్యార్థులు సంగిశెట్టి రామకృష్ణ, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, స్రవంతి, లక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి పర్వదిన వేడుకలు

**మునగాల, జనవరి 16 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆదివానరం సంక్రాంతి పర్వదిన వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్థానిక రామలింగేశ్వరస్వామి, కనకదుర్గమ్మ, ఆంజనేయస్వామి దేవాలయాల్లో భక్తులు పూజల్లో పాల్గొని భగవ ంతుని కృపకు పాత్రులయ్యారు. బరాఖత్‌గూడెం, రేపాల, తాడ్వాయి, మాధవరం, నర్సింహులగూడెం, నేలమర్రి తదితర గ్రామాల్లోని ఆలయాలను భక్తులు సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. వాకిళ్లలో రంగు రంగుల ముగ్గులను వేశారు. కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందోత్సాహాలతో సంక్రాంతి వేడుకలను జరుపుకున్నారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా భక్తులతో ఆలయాలు పోటెత్తాయి.

## ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు

**మర్రిగూడ, జనవరి 16 ప్రభాతవార్త**



మండల పరిధిలోని కొండూరు గ్రామంలో ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటా్లడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి ఇచ్చిన హ్యామీ అమలు జరపాలని, రైతు పండించిన పంటలకు మద్దతు ధర చట్టం పార్లమెంట్‌లో చేయాలని, ఒకేసారి రుణమాఫీ చేయాలని, రుణమాఫ్రు వడ్డా భారాన్ని ప్రభుత్వం భరించాలని, రైతుబంధు పెండింగ్‌లో ఉన్న రైతు ఖాతాలో జమ చేయాలని, రైతు ఆత్మహత్యల నివారణ చర్యలు చేపట్టి పంట రుణపరిమితిని పెంచి రైతులకు ఇవ్వాలని ఆయన అన్నారు. అదే విధంగా పత్తికి మద్దతు ధర రూ. 15 వేలు చెల్లించాలని, ధరణి భూ సమస్యలు, రికార్డులలో తప్పులను సరిచేసి పాస్ పుస్తకాలు ఇవ్వాలని, 57 సంవత్సరాలు నిండిన రైతులకు పెన్షన్లు ఇవ్వాలని, చర్లగూడెం భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని, ముంపు గ్రామాలకు స్పెషల్ ప్యాకేజి ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కొట్టం యాదయ్య, ఉప్పునూతల వెంకటయ్య, మోకు రోజు బిచ్చవమ్మ, శ్రీను, శేఖర్, గడగూటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సామూహిక పసుపుబొట్టు



***రాజాపేట, జనవరి 16, ప్రభాతవార్త:***
రాజాపేటలోని ఆర్యవైశ్య మహిళలు సోమవారం సామూహిక పసుపుబొట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆర్యవైశ్య మహిళలందరూ కలసి ఒకరికొకరు పసుపుబొట్టు అందజేసి కనుమ పండుగ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా నిర్వహించారు.

## ఇంటింటికి వెళ్లి ఆశీర్వదించిన హరిదాసు భాగ్యలక్ష్మీ

***రాజాపేట, జనవరి 16, ప్రభాతవార్త:***



ధనుర్మాసం ముగింపు సందర్భంగా రాజాపేట పట్టణ కేంద్రంలో సోమవారం మహిళా హరిదాసు భాగ్యలక్ష్మి ఇంటింటికి వెళ్లి ఆశీర్వదించి దక్షిణా పొందారు. నెలరోజులుగా వేముకజామున సంకీర్తనలు చేసిన బాగ్యలక్ష్మి చివరి రోజు కీర్తనలతో ఇంటింటికి వెళ్లి సాంప్రదాయ రీతిలో దక్షిణలు పొందింది. ఈ సందర్భంగా రాజాపేటలోని ప్రజలు సుఖసంతోషాలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా జీవించాలని ఆశీర్వదించింది. దంపతులకు ఆశీస్సులు అందజేసింది.

## మృతి చెందిన తోటి స్నేహితుని కుటుంబానికి సాయం



***రాజాపేట, జనవరి 16, ప్రభాతవార్త:***
రాజాపేట మండలం రెనికుంట గ్రామంలో చనిపోయిన తోటి మిత్రుడు ఆడెపు బాలరాజు కుటుంబానికి సోమవారం 10,016 రూపాయల నగదు మూడు నెలలకు సరిపడా రేషన్, అతని కూతురికి సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఒక లక్ష యాభై వేల రూపాయలు పోస్ట్ ఆఫీస్ పిక్స్ చేశారు. ఇది 1998/99 బ్యాచ్ విద్యార్థిని విద్యార్థుల కృషి అని తమ బ్యాచ్‌లో తోటి వారికి సహకారం అందిస్తామన్నారు.

## గణేష్ కుటుంబానికి గొంగిడి ఫౌండేషన్ సాయం



***రాజాపేట, జనవరి 16, ప్రభాతవార్త:***
రాజాపేటకు చెందిన గుర్రం గణేష్ ఇటీవల మరణించగా ఆ కుటుంబాన్ని సోమవారం గొంగిడి ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గొంగిడి ఫౌండేషన్ సభ్యులు బాధిత కుటుంబ సభ్యులు సందిల బాస్కర్‌గౌడ్, సట్టు తిరమలేష్, ఎర్రగోకుల జస్వంత్, బెడిద వీరేశం, గౌటే లక్ష్మన్, ఎర్ర గోకుల రాజు, ఎర్ర గోకుల కృష్ణ, కూతురు లింగం, నర్సింలు, స్వామి, శ్రవణ్ పాల్గొన్నారు.

## కంటి వెలుగును విజయవంతం చేయాలి

***తుంగతుర్తి, జనవరి 16, ప్రభాతవార్త:***
కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా టీకాల నివారణ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 18 తేదీన జరిగే కంటి వెలుగు కార్యక్రమంపై నిర్వహించిన ముందస్తు నిర్వహణ సన్నాహక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వమించి మందులతో పాటు అవసరమైన వారికి కంటి అద్దాలు అందజేనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రంమలో డాక్టర్ నాగు నాయక్, సీహెచ్ఓ సముద్రాల సూరి, పీహెచ్ఎన్ సైదమ్మ, ఎంఎల్హెచ్పీలు డాక్టర్ వాసరి, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్న, నర్సింహచారి, యాదగిరి, డీఈఓలు సంధ్యారాణి, స్రవంతి, ఏఎన్ఎం భారతి, జయ్యమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అఖిలపక్షాలపై దాడిని ఖండించిన సంకినేని

***ఆత్మకూర్ఎస్, ప్రభాతవార్త:***
మండల కేంద్రంలోని పెద్దగుట్టపై బ్లాస్టింగ్ నిరసిస్తూ అఖిలపక్షాల ఆద్వర్యంలో శుక్రవారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించగా పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి తన అనుచరులతో అఖిలపక్ష నాయకులపై దాడి చేయడం అప్రజాస్వామికమని సత్యనారాయణరెడ్డి, అతని అనుచరులపై వెంకటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో పందిరి మాధవరెడ్డి నివాసంలో ముఖ్యకార్యకర్తల



సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా మాట్లాడే స్వేచ్ఛ ఉందని తమకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని భౌతిక దాడులకు దిగడం హేయమైన చర్య అన్నారు. అధికారాన్ని అడ్డ పెట్టుకొని తన అక్రమాలను ప్రశ్నించే గొంతులపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అద్యక్షులు పందిరి రాంరెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి సంధ్యాల సైదులు, సూర్యాపేట పట్టణ బీజేపీ అద్యక్షులు ఎండి ఆబిద్, ఆత్మకూర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు చందాకృష్ణమూర్తి, యువ మోర్చా జిల్లా నాయకులు పందిరి మాధవరెడినడ, కొప్పుల క్రాంతి రెడ్డి, మండల నాయకులు బైరెడ్డి వెంకటరెడ్డి, మాదగోని యాదగిరి, పందిరి కృష్ణారెడ్డి, పందిరి రాంగోపాల్‌రెడ్డి, చిత్తలూరి మహేస్ తదితరులు పాల్గొన్నారు.

# పోటీలు మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయి

***ఆలేరుటౌన్, ప్రభాతవార్త:***
పోటీలు మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయని సినియర్ పాత్రికేయులు సాహితీవేత్త ఉస్మానియా డాక్టరేట్ తిరునగిరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం డివైఎఫ్ఐ మహిళా సంఘం ఆద్వర్యంలో కాటమయ్య నగర్ ద్వారకా నగర్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డా. తిరునగరి శ్రీనివాస్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గులు వేయడం మహిళల నైపుణ్యం చూపించడమే కాకుండా ఇది మహిళల చైతన్యాన్ని సాధికారికతను



ప్రతిభమిస్తుందని ప్రపంచంలో ఏ దేశంలో దక్కని విలువ మన సమాజంలో మహిళలకు దక్కుతుందని మహిళా చైతన్యానికి సాధికారికతకు పురుషాదిపత్యానికి వ్యతిరేకంగా సమాజంలో మేము దేనికి తక్కువ కాదని మహిళలు నిలిచే విధంగా ముగ్గులు ఉంటాయని అన్నారు. అనంతరం తిరుమలగిరి శ్రీనివాస్ బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్ అధ్యక్షత వహించారు. మహిళా సంఘం పట్టణ కార్యదర్శి ఐలి చంద్రకళ, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ సిఐటీయు మండల కన్వీనర్ మోడీగారి రమేష్, సీపీఎం సీనియర్ నాయకులు మొరిగాడి చంద్రశేఖర్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చిన్న రాజేశ్, ఘనగాని మల్లేష్, మాదాని నవీన్, సతీష్, మొరిగాడి రాజు, అంజయ్య, ఆది సూర్జిత్, పాసికంటి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



***మోతె, జనవరి 16, ప్రభాతవార్త:***
మండలంలోని మామిళ్ల గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000/01 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. మొత్తం 70 మంది పూర్వపు విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. 22 ఏళ్ల క్రితం చదువుకున్న రోజులు, వారు చేసిన అల్లరి, ఆట పాటలు, తమ స్నేహితులతో కలిసి ఆనందంగా పలకరించుకున్నారు. అనంతరం చదువు నేర్పిన గురువులు, ప్రతాప్‌రెడ్డి, బాల సైదులు, జానీమియాను పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు బియ్యం అందజేత



***నూతనకల్, జనవరి 16, ప్రభాతవార్త:***
మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన కూడలి మరియమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజుల తిరుమలరావు మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక కింటా బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాతంగి సోమనర్సయ్య, ఎల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షులు కుంట మోహన్‌రెడ్డి, రైతు సమన్వయ అద్యక్షులు తీపిరెడ్డి ఆదిరెడ్డి, మిర్యాల చిరంజీవి, పాల్వాయి నాగేష్, వార్డు మెంబర్లు మిర్యాల ప్రవీణ్, మిర్యాల అంబేద్కర్, నేటి గోపి మర్రి ప్రభాకర్, యూత్ నాయకులు వెంకటరాములు, నరేష్, శ్రీను, నాగరాజు, సందీప్, గణేష్, కృష్ణ, సాగర్, బాలయ్య, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సాగర్ ఎడమకాల్వలో పడి యువకుడు గల్లంతు

***పెన్‌పహాడ్, జనవరి 16, ప్రభాతవార్త:***



ప్రమాద వశాత్తు నాగార్జున సాగర్ ఎడమ కాల్వలో పడి యువకుడు గల్లంతైన సంఘటన సాగులపాటి అన్నారం బిడ్జి గ్రామంలోని చిక్కులోని బ్రిడ్జి వద్ద ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన మామిడి సైదులు పెద్ద కుమారుడు మామిడి కళ్యాణ్ చక్రవర్తి 26 ఇంజనీరింగ్ పూర్తి చేసి గత సంవత్సరం నుండి హైదరాబాద్‌లోని ప్రైవేట్ కంపినీలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత ఇంటికి విచ్చేసి స్నేహితులతో కలిసి సమీప గ్రామమైన అన్నారం బ్రిడ్జి వద్ద ఉన్న సాగర్ ఎడమ కాల్వ వద్దకు సరదాగా వెళ్లి కాలకృత్యాలు తీర్చుకునే సందర్భంలో కాల్వలో జారీపడి గల్లంతైనాడు గమనించిన స్నేహితులు లబోదిబోమంటు చుట్టుపక్కల ఉన్న రైతులకు తెలియజేసేసరికి అప్పటికే గల్లంతైన కళ్యాణ్ చక్రవర్తి కనిపించకపోవడంతో గాలింపు చర్యలు చేపట్టారు. పండగ పూజ అనంతారం గ్రామంలో విషాధ చాయలు అలుముకున్నాయి. గల్లంతైన యువకుడు అసూకి తెలియాల్సి ఉంది.

## శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్యస్వాముల మహాపడిపూజ

***పెన్‌పహాడ్, జనవరి 16, ప్రభాతవార్త:***



శ్రీ లక్ష్మి తిరుపతమ్మ సమేత గోపయ్య స్వాముల మహాపడిపూజ కార్యక్రమాన్ని మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో సర్పంచ్ సీతా రాంరెడ్డి శ్వేతా దంపతుల స్వగృహంలో పెనుగంచి ప్రోలు ప్రథమ గురుస్వామి రమణస్వామి, గుంటూరు ఆర్కెస్ట్రా యన్.వి స్వామి, కోదాడ శ్రీను గురుస్వామి, గురుస్వాములు, సురభి సైదులు, బిజీగా గోపి, దేవాలయ అర్చకులు గోపయ్యస్వామి, గ్రామంలోని దీక్ష గురుస్వాములు, దీక్ష సాముల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ భక్తులు ప్రతి ఒక్కరు దైవచింతన కలిసి ఉండడం వల్ల మనసు ప్రశాంతత కలుగుతుందని, గ్రామ ప్రజలు అందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు పాడిపంటలు శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాములు ఆశీర్వాదంతో కలిగి ఉండాలని కోరారు. పడిపూజలో పాల్గొన్న భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దీక్ష స్వాములకు, భక్తులకు తీర్ధ ప్రసాదాలు అల్పాహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ఆలేరుటౌన్, జనవరి 16, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో నగరపురపాలక సంఘం 5వ వార్డు క్రాంతి నగర్‌లోని బీఆర్ఎస్ కార్యకర్త చింతకింది సత్యనారాయణ హార్ట్ ఎటాక్‌తో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని ఎంఎల్ఏ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో మృతుని కుటుంబానికి సోమవారం 10,000 రూపాయలు ఆర్థిక సహయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు మల్లేష్‌గౌడ్, మున్సిపసల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మాజీ పట్టణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేశ్, ఆర్‌టీఏ మెంబర్ పంతం కృష్ణ, కౌన్సిలర్లు బేతి రాములు, రాయపురం సర్సింలు, ఎస్‌కె మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



మోతె, జనవరి 16, ప్రభాతవార్త:

వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం అతివేగం తగదని, రోడ్డు బద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ నాగభూషణరావు అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా సోమవారం పోలీస్ స్టేషన్‌లో జాతీయ రహదారి సంస్థ పోస్టర్‌ను ఆవిష్కరించారు. వాహనాలు నడిపేటప్పుడు భద్రతా నియమాలు పాటించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, మధ్యం సేవించి వాహనాలు నడిపితే శిక్షార్హులు అవుతారన్నారు. సెల్ పోన్ డ్రైవింగ్ ప్రమాదకరమని, బైక్‌లో వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రహదారి భద్రత సిబ్బంది, రూట్ పెట్రోలింగ్ అధికారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అండగా మేమున్నామంటూ....



మోతె, జనవరి 16, ప్రభాతవార్త:

చిన్నారులకు అండగా మేమున్నామంటూ ముందుకు వచ్చారు శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థల యాజమాన్యం. రాంపురం గ్రామానికి చెందిన ఓర్పు రమేష్, అతని భార్య దేవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంగతి విధితమే, వారి కుటుంబానికి ఆదివారం మామిళ్లగూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థల యాజమాన్యం రూ. 5 వేల ఆర్థిక సాయం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ జానీమియా మాట్లాడుతూ అనాధలైన ముగ్గురు పిల్లలకు ఉచిత విద్య, విద్యాభ్యాసానికి అవసరమయ్యే సామాగ్రితో పాటు మృతుని తల్లికి నెలకు రూ.1000 పించను అందజేయనున్నట్లు తెలిపారు. పాఠశాల యజమాన్యం తీసుకున్న నిర్ణయం పట్ల గ్రామస్తులు, పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డిన్ మహమ్మద్ అజారుద్దీన్, డైరెక్టర్ సయ్యద్‌మియా, సర్పంచ్ నాగు నాయక్, ఎంపీటీసీ మహేందర్, గ్రామశాఖ అద్యక్షులు సౌజ్య, యూత్ అద్యక్షులు రాంబాబు, ఉపాధ్యాయులుజలాల్, టి. మల్లేష్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బహిరంగ సభకు సంసిద్ధం కావాలి

పెన్‌పహాడ్, జనవరి 16, ప్రభాతవార్త:

ఈ నెల 18 ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ వ్యవస్థాకులు, కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించే బీఆర్ఎస్ బారి బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మేధావులు ప్రతి ఒక్కరూ సంసిద్ధత కావాలని ఎంపీపీ నెమ్మాది బిక్షం, జడ్పిటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. ఖమ్మం జిల్లాలో మొట్టమొదటిగా బారి బహిరంగ సభను ఏర్పాటు చేయండ జరిగిందని ఈ సభకు అత్యధిక ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్‌లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, దనియాకుల సత్యనారాయణ, మామిడి అంజయ్య, నకిరేకంటి భార్గవ్, దంతాల వెంకటేశ్వర్లు, మట్టయ్య, నాగార్జున, పాపయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# రంగ వల్లులు తీర్చిదిద్ది... బహుమతులు పొంది

చిట్యాల రూరల్, ప్రభాతవార్త



చిన్నారులు, యువతులు, మహిళల చేతిలో నుంచి జాలువారిన రంగవల్లులు హరివిల్లును తలపించాయి. సందేశాత్మక ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి. మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో సర్పంచ్ బోయపల్లి వాణి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీకి విశేష స్పందన లభించింది. సుమారు 40 మంది తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రథమ స్థానంలో బొడ్డు రాజేశ్వరి, ద్వితీయ స్థానంలో చొల్లేటి లక్ష్మమ్మ, రూపని కళమ్మ, తృతీయ స్థానంలో పాకాల సైదమ్మ, మామిడి కల్పన, రుద్రారపు లావణ్య, చతుర్థ స్థానంలో హెచ్చు స్వరాజ్యం, ఆవుల మహాలక్ష్మి, చొల్లేటి సాయి, ఈరమల్ల లచ్చమ్మలు నిలిచారు. గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఉప్పరబోయిన అంజమ్మ స్వామి, సింగిల్‌విండో చైర్మన్ రుద్రారపు భిక్షపతి, పిట్టంపల్లి సర్పంచ్ ఈసం బాబు, ఎంపిటిసి దేవరపల్లి సత్తిరెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పెర్క సైదులు, వార్డు సభ్యులు హెచ్చుస్వామి, పాకాల సైదమ్మ, పరమేష్, రూపని వసంత భిక్షం, బిఆర్ఎస్ నాయకులు వలిగొండ రామచంద్రం, దస్తగిరి, జగన్నాథం, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడా స్ఫూర్తితో ఆడాలి: అమిత్‌రెడ్డి

చిట్యాల రూరల్, జనవరి 16 ప్రభాతవార్త



ఆటల్లో గెలుపు ఓటములను సహజమని, క్రీడాస్ఫూర్తితోనే యువత ఆటలు ఆడాలని గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ స్థాయి కబడ్డి, వాలీబాల్ పోటీలు శనివారం ముగిశాయి. కబడ్డి విభాగంలో మారుతి యూత్ జట్టు ప్రథమ బహుమతి కింద రూ. 5116, గల్లీ బాయ్స్ జట్టు ద్వితీయ బహుమతి కింద రూ. 3116, అదే విధంగా వాలీబాల్ పోటీల్లో శ్రీరామ యువసేన జట్టుకు ప్రథమ బహుమతి రూ. 5116, మారుతి యూత్ జట్టు ద్వితీయ బహుమతి రూ. 3116 నగదు బహుమతిలను గెల్చుకున్నాయి. శనివారం రాత్రి నగదు బహుమతిలను గెలుపొందిన జట్లకు అందజేశారు. ఈ సందర్భంగా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ మానసిక వికాసం, శారీరక ధారుడ్యానికి క్రీడలు ఉపయోగపడతాయని గ్రామాల్లో నిర్వహించే క్రీడా పోటీలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సీఎం కెసిఆర్ గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి దోటి భిక్షం, యువజన సంఘాల నాయకులు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి, ఎమ్మెల్యేకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

చిట్యాల రూరల్, ప్రభాతవార్త



మునుగోడు నియోజకవర్గంలో జరగనున్న పలు కార్యక్రమాల్లో పాల్గొనడానికి చిట్యాల మండలం మీదుగా వెళ్తున్న రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు మార్గమధ్యలో పేరేపల్లి గ్రామంలో సోమవారం కాసేపు ఆగారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొలను వెంకటేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ కొలను సతీష్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆనగంటి కిరణ్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అంతటి శివకుమార్‌గౌడ్, పోలోజు వెంకటాచారి, అంతటి రవీందర్, బూరుగు మల్లేష్, బొడిగె మల్లేష్, స్కూల్ చైర్మన్ కందుల కిరణ్‌కుమార్, గంగాపురం పాండు, కందుల నరేష్, భరత్, శివకుమార్ పాల్గొన్నారు.

## భద్రమ్మ మృతికి మంత్రి, ఎమ్మెల్యే నివాళి

చిట్యాల రూరల్, జనవరి 16 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఏపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు గుమ్మి పెద్ద బక్కారెడ్డి సతీమణి గుమ్మి భద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, నకిరేకల్ ఎమెమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు సోమవారం గ్రామంలోని భద్రమ్మ నివాసంలో పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, కార్మిక విభాగం మండల అధ్యక్షుడు కొలను సతీష్‌గౌడ్, మాజీ వైస్ ఎంపిపి పాలెం మల్లేష్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పల్లెల్లో అంబరాన్నంటిని సంక్రాంతి సంబరాలు




చిట్యాల రూరల్, జనవరి 16 ప్రభాతవార్త

ఊరూరా సంక్రాంతి, కనుమ పండుగ సంబరాలను అంబరాన్నంటేలా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. సంక్రాంతి, కనుమ నేపథ్యంలో గ్రామాల్లో హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, చిన్నారుల పతంగుల సందడితో పాటు వేకువజామునే యువతులు, మహిళలతో కలిసి ఇళ్ల వాకిళ్లలో ముగ్గులు వేసి వాటికి రంగులద్ది గొబ్బెమ్మ లను పెట్టి నవధాన్యాలు పోసి అందంగా తీర్చిదిద్దడంతో లోగిళ్లు కళకళలాడాయి. దీంతో యువతులు, మహిళలు ఇంటి ముంగిట వేసిన ముగ్గులు చూసి మురిసిపోయారు. కుటుంబ సభ్యులతో చిన్నా పెద్ద సంతోషంగా గడిపారు. పిండి వంటలు చేసుకుని సహపంక్తి భోజనాలు చేశారు. గ్రామాల్లో ముగ్గులు, క్రీడా పోటీలు నిర్వహించారు. పట్టణాల్లో స్థిరపడిన వారు సైతం పల్లెలకు చేరుకోవడంతో పల్లెల్లో సంక్రాంతి సందడి కనిపించింది.

# పేద వర్గాలకు అండగా ఉండే జెండా టిడిపిదే

**మునుగోడు, జనవరి 16 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో పేద వర్గాలకు అండగా ఉండే జెండా ఒక్క తెలుగుదేశం పార్టీనే అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చొల్లేడు గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 30 కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా ఆయన టిడిపి జెండాను ఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ పటేల్, పట్వారీ వ్యవస్థలను రద్దు చేసి మాండలిక వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన తెచ్చి రాజ్యాధికారంలో పేద వర్గాలకు భాగస్వామ్యం కల్పించిన ఘనత టిడిపిదేనన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి బాటలు వేశారన్నారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలకు 20 సంవత్సరాల క్రితమే కృష్ణా జలాలను తాగునీరుగా ఇచ్చి ఫ్లోరిన్ రహిత ప్రాంతంగా చేసేందుకు ఆనాడే చంద్రబాబునాయుడు కృషి చేశారని పేర్కొన్నారు. ఎన్టిఆర్, చంద్రబాబు



నాయుడు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు నీతి నిజాయితీగా సమర్ధవంతమైన పరిపాలన ప్రజలకు అందించారని, నేడు బిఆర్ఎస్ పాలన అస్తవ్యస్తంగా తయారైందన్నారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు ఎంతో ఆర్భాటంగా ధరణి ప్రవేశపెట్టి రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ధరణిలో ఉన్న లోపాలను సరిదిద్దాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలుగుదేశం పార్టీ పని చేస్తుందని, ప్రజలు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ అధికార ప్రతినిధి మక్కని అప్పారావు, మండల పార్టీ కన్వీనర్ ఆందోని, కోకన్వీనర్ మోగుదాల లక్ష్మీనారాయణ, నాయకులు బొడ్డు నర్సింగ్ యాదవ్, మాదాసు సత్య నారాయణ, బొడ్డు రాములు, బైరకొండ సైదులు, వంగూరి పర్వతాలు, నరసింహ, పొడపంగి సైదులు, పందుల రాములు, కదిర నర్సింహ, బుడిగపాక ముత్తయ్య, అంజయ్య, బుసిపాక మారయ్య, దోటి అంజయ్య, చాకలి నరసింహ, భిక్షం, ముప్పా అనంతరెడ్డి, బసిపాక అంజయ్య, జనిగల శంకరయ్య, యంపల యాదయ్య, ఉడుగుండ్ల జానీ, బూసిపాక సైదులు, బైరికొండ సతీష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**శాలిగౌరారం, జనవరి 16 ప్రభాతవార్త**

ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సీఐ రాఘవరావు పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించగా ఎస్ఎల్ఎన్ స్వామి షాపింగ్ మాల్ నకిరేకల్, ఆగ్రో రైతు సేవా కేంద్రం శాలిగౌరారం వారు బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవంలో సీఐ పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. అదే విధంగా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బట్ట హరిత వీరబాబు, ఎంపిటిసి జోగు సైదమ్మ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేఖర్‌బాబు, ఉపసర్పంచ్ గోదల సురేష్‌రెడ్డి,



లయన్స్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుడిగె శ్రీనివాస్‌లు, దునక వెంకన్న, కోశాధికారి మారోజు వెంకటాచారి, ప్రతినిధులు చామల మహేందర్‌రెడ్డి, ఆకవరం అశోకాచారి, మారం వేణుగోపాల్‌రెడ్డి, రామడుగు వెంకట్రామశర్మ, నిమ్మల ఆంజనేయులు, గుండ్ల రామ్మూర్తి, యారాల పద్మ, వావిలాల రామలింగయ్యశర్మ, చిర్రబోయిన శ్రీనివాస్, డెంకల సత్యనారాయణ, దామెర్ల శ్రీనివాస్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు. యారాల పద్మ ప్రధమ, ద్వితీయ స్థానం పొందిన వారికి రూ. 1500 నగదు బహుమతిని అందజేశారు.

# ముగ్గులు మహిళల సహనశీలత మరియు వారి సృజనాత్మకతకు నిదర్శనం

**నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త**

తెలుగింటి సాంప్రదాయాలకు ప్రతీకలయిన రంగవల్లులను గంటల తరబడి వేరు వేరు చుక్కలను చక్కని గీతలతో కలిపి కనువిందైన ఆకృతితో గీసి అందమైన రంగవల్లులు నింపడంలో మహిళల సృజనాత్మకత, మరియు వారి సహనశీలతను ప్రతిబింబిస్తాయని, వారి ఈ గొప్పదనమే కుటుంబ బాగోగులు చూసుకోవడంలో కూడా ఇంతే నేరు ్వను ఓర్పును కలిగి ఉంటారని బిజెపి రాష్ట్ర నాయకులు చిట్యాల మాజీ జడ్‌పిటిసి చేపూరి రవీంద్ర అన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా నార్కట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయితీలో వార్డు సభ్యురాలు చేపూరి పద్మజా రాజు ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలోని రామాలయంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయి బహుమతులను అందజేసి మాట్లాడారు. సంక్రాంతి సంబరాలను ఇంత ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొరివి



శంకర్, నాయకులు లింగాల వీరయ్య, నడింపల్లి శ్రవణ్, చేపూరి రాజు, మంత మల్లేష్, బండారి పరశురాం, పోటీలలో పాల్గొనడానికి, తిలకించడానికి అధిక సంఖ్యలో తరలి వచ్చిన మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళలను చైతన్య పరచడానికే ముగ్గుల పోటీలు

## సిపిఎం జిల్లా కమిటి సభ్యులు శ్రీరామోజు వెంకటేశ్వర్లు

**నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త**

మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా చైతన్య పరచడం కోసమే ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని సిపిఐఎం జిల్లా కమిటి సభ్యులు శ్రీ రామోజు వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని ఔరవాణి గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సిపిఐఎం, ఐద్వా, కల్లుగీత, రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు ఆయన ముఖ్య అతిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ ఎంపిటిసి శ్రీరామోజు జయలక్ష్మి పోటీలను ప్రారంభించగా మహిళా ఎంతో ఉత్సాహంతో అందమైన రంగవల్లులను తీర్చి దిద్దారు. తెలంగాణ సాయుధ పోరాట మోధులు బైరు మల్లయ్య జ్ఞాపకార్ధం వారి కుమారులు ప్రధమ, ద్వితీయ , తృతీయ బహుమతులను అందజేశారు. కాగా పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ఆ గ్రామానికి చెందిన ఎక్కురి ఈదయ్య జ్ఞాపకార్ధం బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సిపిఐఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, సిపిఐఎం గ్రామ నాయకులు కంఠమహేశ్వరం, వార్డు సభ్యులు రవికుమార్, మహిళలు, యువతులు పాల్గొన్నారు.



# అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త**



అందరూ బాగుండాలి అందులో మనముండాలి అంటూ సమాజ సేవలో ముందుంటున్న చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు జినుకల కార్తిక్ నివాసంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సబరాలకు హాజరయి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రైతుల పండుగ సందర్భంగా అన్నదాతలు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం పసుభిక్షంగా ఉంటుందని , వారికి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్తిక్ మరియు బిఆర్ఎస్ యువ నాయకులు ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానం చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఆయన చిన్నారులతో కలిసి గాలి పటాలను ఎగురవేశారు. యువనాయకుడు చిన్నారులతో కలిసి పండుగ సాంప్రదాయాలను పంచుకోవడం అందరికీ ఆహ్లాదాన్ని కలిగించింది. చీ

# పండుగ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త**



తెలుగు ప్రజలకు ప్రత్యేక పండుగ, వ్యవసాయ పండుగ అయిన సంక్రాంతి సందర్భంగా నిరంతరం నియోజకవర్గ అభివద్ధికి కషి చేస్తున్న నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యను మండల నాయకులు, పలువురు ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నార్కట్‌పల్లి టిఆర్‌శ్రీస్ పట్టణ యూత్ ప్రెసిడెంట్ నడింపల్లి మహేశ్, బొబ్బలి శ్రవణ్, బొబ్బలి శివ, పగిళ్ళ చిట్టి తదితరులు ఆయనను తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాలు మరియు పుష్పగుచ్ఛాలను అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. యువత అన్ని రంగాలలో రాణించాలని, ప్రభుత్వం వారి అభివృద్ధికి అనేక పథకాలను అమలు చేస్తుందని, అర్హులకు పథకాలు అమలు అవ్వడానికి తాను ఎల్లవేళలా సహకరిస్తానని ఎమ్మెల్యే అన్నారు. అన్ని రంగాలలో కూడా ప్రజలు అభివృద్ధి చెందాలని కోరుతూ మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా సంక్రాతి పండుగ

**కట్టంగూర్, జనవరి 16 ప్రభాతవార్త**



సంక్రాంతి పండుగను మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగుల రంగవల్లుల నడుమ ఊరు, వాడల్లోని కూడళ్లలో సంక్రాంతి సంబరాలు సంతోషాలను ప్రతిభింబిస్తున్నాయి. ప్రతి ఇంటా అందమైన రంగుల ముగ్గులు వేసి వాటి నడుమ సంక్రాంతి గొబ్బెమ్మను పేర్చారు. ఈసందర్భంగా మండలకేంద్రంతోపాటు పలు గ్రామాల్లో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేసి ప్రోత్సహించారు.

# ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి

## -బిఆర్ఎస్ కార్యనిర్వాహక కార్యదర్శి దామోదర్‌రెడ్డి

మాడ్గులపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:

ఈనెల 18న ఖమ్మంలోని పాలెంలో జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాడ్గులపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కట్టా దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం బహిరంగ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌తో పాటు ఇతర రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రులు, జాతీయ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి నాయకత్వంలో నల్లగొండ నియోజకవర్గ నుంచి పెద్ద సంఖ్యలో బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలంగాణ ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో సమస్యలు పరిష్కరించదబద్దాయన్నారు. అదేవిధంగా దేశం మొత్తం కూడా విజయవంతం కావడం కోసం టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా ఆవిర్భవించిందన్నారు. దేశ రాజకీయాలలో బిఆర్ఎస్ పార్టీ ప్రాముఖ్యతను సంతరించుకుని ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం భారతదేశానికి రోల్ మోడల్ అని, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, తదితర సంక్షేమ పథకాలు మిగతా రాష్ట్రాలకు వర్తించేలా చేయాలన్నదే కెసిఆర్ లక్ష్యం అన్నారు. వామపక్ష పార్టీలు బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతులిస్తున్నాయని బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవశ్యకత ఎంతైన ఉందన్నారు. దేశవ్యాప్తంగా 70శాతం టిఎంసిలు ఉన్నప్పటికి కేవలం 40శాతం నీళ్లను మాత్రమే ఉప యగించుకుంటున్నామన్నారు. మిగతా 30శాతం నీళ్లను నదుల ద్వారా వృధా చేస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వ హాయంలో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, దేశంలో మత విద్వేషాలతో బిజెపి మంట పెడుతుందన్నారు. మోడీ ఎనిమిది సంవత్సరాల పరిపాలనలో ఏ ఒక్కరికి మేలు జరగలేదన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు సన్నదం అవుతున్నారని ఆయన తెలిపారు.



## తిమ్మారెడ్డిగూడెంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

వేములపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:

సంక్రాంతి పర్వదినం సందర్భంగా వేములపల్లి మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలను వైస్ ఎంపిపి పాదూరు గోవర్ధనిశోధర్‌రెడ్డి, సర్పంచ్ దేశిరెడ్డి లక్ష్మీఈశ్వర్‌రెడ్డిలు ప్రారంభించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించడం అభినందనీయమని పండుగలు భారతీయ సాంస్కృతి సంప్రదాయాలకు అద్దంపడుతాయన్నారు. ముగ్గుల పోటీలతో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళామణుల్లో దాగివున్న సృజనాత్మకతను, ప్రతిభను వెలికితీయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పాల్వాయి శంకర్, చిర్ర పెద్దమారయ్య, పిఏసిఎస్ వైస్‌చైర్మన్ వల్లపుదాసు పద్మ, వెంకటయ్య, దేశిరెడ్డి ఈశ్వర్‌రెడ్డి, దేశిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రేగట్టె సైదిరెడ్డి, ఫ్రెండ్స్‌యూత్ సభ్యులు కె.శ్రీనివాస్, తండ నగేష్, కె.వెంకటేష్, సందీప్, నాని, శ్రీకాంత్, చంటి, హరీష్, సతీష్, రవి, భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.




# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

## - ఆర్డీవో వెంకారెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 16 ప్రభాతవార్త

జనవరి 18 నుండి జూన్ 19వతేది వరకు నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చే సుకోవాలని ఆర్డీవో వెంకారెడ్డి కోరారు. సోమవారం మండలపరిధిలోని లింగగిరి ప్రాధమిక ఆరోగ్యకేంద్రం నందునిర్వహించిన కంటి వెలుగు మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్ సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచ్‌ల సహకారంతో కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలవ్యాప్తంగా మూడు కంటి వెలుగు క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటిరోజు అమరవరం గ్రామపంచాయితీ పరిధిలో, హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలో 4వ వార్డులోని పద్మశాలి ఫంక్షన్‌హాల్, 15వ వార్డులోని ముత్యాలమ్మ గుడి వద్ద క్యాంప్ నిర్వహణకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.పుష్పలత, మండల ఆరోగ్య విస్తరణ అధికారి గజగంటి ప్రభాకర్, ఆర్డీవో ఆఫీస్ సూపరింటెండెంట్ అప్పారావు, ఉదయగిరి శ్రీనివాస్, ఆరోగ్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా ఉయ్యాల సేవ ఉత్సవం

మేళ్లచెరువు జనవరి 16 ప్రభాతవార్త

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సంక్రాంతి, కనుమ ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా సోమవారం భోగి పండ్లసేవ, ఉయ్యాలసేవ ఉత్సవం కన్నులపండువగా జరిగింది. సప్తహారతులు, అభిషేకములు, భజనలు, గుడి సేవలు వేలాదిమంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగి రినాధుని నర్సింహాచార్యులు, లక్ష్మీతరుణాచార్యులు, కృష్ణ మోహన చార్యులు,కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, గుడె సాయిగోపాలశర్మ, వీణాసాయి శ్రీనివాసశర్మ, సిద్ధం వెంకటరత్నం లక్ష్మీదేవితో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# సిపిఎం అధ్వర్యంలో ముగ్గుల పోటీలు

మిర్యాలగూడ అర్బన్, జనవరి 16 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని 34వ వార్డులో గాంధీనగర్‌లో సిపిఎం పార్టీ అధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాటాడుతూ స్త్రీలలో దాగి ఉన్న సృజనాత్మకత వెలికితీసేందుకు ముగ్గుల పోటీలు ఉపకరిసాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డబ్బికార్ మల్లేష్, మల్లు గౌతమరెడ్డి, రెమడాల పరశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, యాదగిరి, కోడిరెక్క మల్లయ్య, వైస్‌ఎంపిపి పాదూరి గోవర్ధన, అరుణ, రామారావు, ఏసుబాబు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పరామర్శ..సంతాపం

మిర్యాలగూడ క్రైం, జనవరి 16 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడెంకు చెందిన బోయినపల్లి సింహాద్రిరావు(89) సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డిలు ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. కో-అప్షన్ సభ్యులు మేడ జితేందర్‌రెడ్డి తల్లి సుదేష్ణమ్మ ఇటీవల మృతి చెందగా ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పాక్స్ చైర్మన్ జె ర్రిపోతుల రాములుగౌడ్, నాయకులు మనెం లింగారెడ్డి, రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## అంధుల పాఠశాలను తనిఖీ చేసిన ఆర్‌డివో

నల్లగొండ ప్రతినిధి,16జనవరి,ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు నల్లగొండ ఆర్‌డివో జయచంద్రారెడ్డి సోమవారం అంధుల పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులు ఎంతమంది ఉన్నా సంవత్సరం మధ్యలో పాఠశాల ఆపరాదని ,యదావిధిగా పాఠశాల 2023వరకు కొనసాగించాలని కార్యదర్శి చొక్కారావును ఆర్డీవో ఆదేశించారు.

## వేములపల్లి పిఏసిఎస్ సీఈఓకు పితృవియోగం

వేములపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:

వేములపల్లి పిఏసిఎస్ సీఈఓ బోయనపల్లి రవీందర్‌రావు తండ్రి బోయనపల్లి సింహాద్రిరావు సోమవారం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి మిర్యాలగూడ పట్టణం ఈదులగూడలోని రవీందర్‌రావు నివాసానికి చేరుకుని మృతదేహానికి

# హోదా ఏదైనా..స్నేహమే మిన్నా..

*మిర్యాలగూడ క్రైం జనవరి 16 ప్రభాతవార్త*

ఏహోదాలో ఉన్నా..స్నేహానికి విలువనిచ్చే మనస్తత్వం ఉన్న మంచి మనుషుల అపూర్వ కలయికు వేదికగా బృందావన్‌గార్డెన్ నిలిచింది. 1965 నాటి హెచ్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థి రాజకీయ నాయకులతో లయన్ ముడుంబై రామానుజాచార్యులు అధ్వర్యంలో అదివారం 60వ వసంతాల స్నేహావేదిక బృందావన్‌గారెడ్న్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అదే బ్యాచ్‌లో విద్యాభ్యాసం చేసిన బాల్యనాటి స్నేహితులమైనా తాము పరిస్థితులు,వారి అబిరుచులకు అనుగుణంగా వివిధ రంగాల్లో స్థిరపడి రాణించినప్పటికీ స్నేహాని కన్నా మిన్నా..లోకాన లేదురా..అన్న కవి సూక్తికి వాసత్వ రూపమే స్నేహవేదిక ఉద్దేశ్యం. ఉపాధ్యాయ వృత్తినుండి రాజకీయ రంగంలోకి ప్రవేశించిన అభ్యుదయ, అదర్శవాది మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తన రంగంలో వివిధ రకాల పదవులు అనుభవించినప్పటికీ బాల్య స్నేహితులను మరవకపోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పి చైర్మన్ సిడి రవికుమార్, సుబ్బారావు, చెన్నూరి రంగారావు, పి.రాములు, లచ్చయ్య, ప్రేమయ్య, సుదర్శన్, ఇంద్రసేనారెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి , మట్టారెడ్డి, పూర్ణచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రముఖ విద్యావేత్త సుబ్బారావును ఘనంగా సన్మానించారు.



# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలు

*త్రిపురారం, జనవరి 16 ప్రభాతవార్త*

తెలంగాణ లోగిళ్లల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మండలంలోని పలు గ్రామాల్లో బోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలతో మూడు రోజులు నిర్వహించే తెలుగింటి రంగవల్లుల పండుగలను సంప్రదాయబద్దంగా అనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు, బోగి మంటలతో పాటు వాళ్ల ఇండ్ల ఎదుట రంగురంగుల రంగవల్లులతో అకర్షణీయంగా వాకిళ్లనులో ముగ్గులతో నింపారు. బొర్రాయిపాలెం గ్రామంలో అర్యవైశ్య సంఘం అధ్వర్యంలో అండర్-10 విభాగంలో నిర్వహించిన రంగవల్లుల కార్యక్రమంలో చిన్నారులు సందేశాత్మకమైన ముగ్గులు వేసి పలువురిని అకట్టుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు సంక్రాంతి పండుగ విశేషాలతో పాటు రంగవల్లులు, ముగ్గుల పోటీలపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అనంతరం గెలుపొందిన చిన్నారులకు దాత మాశెట్టి సత్యనారాయణ-శశికళ దంపతుల సహకారంతో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కత్తి లింగమ్మ, మాశెట్టి సుబ్బయ్య, మాశెట్టి మట్టయ్య, యాదా కోటేశ్వర్‌రావు, యాదా నరిసింహ్మారావు, యాదా కిరణ్‌కుమార్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# కంటివెలుగును విజయవంతం చేయాలి:
## ఎమ్మెల్యే భగత్‌కుమార్

*త్రిపురారం, జనవరి 16 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం అందత్వ నివారణకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 2వ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. సోమవారం ఈమేరకు అహ్వానపత్రికను మండల వైద్యాధికారి డాక్టర్ అర్.శంకర్, డాక్టర్ సుధీర్‌కుమార్‌లు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈనెల 19 నుండి జూన్ 6 వరకు(100పనిదినాల్లో) నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమంలో వైద్య అరోగ్య సిబ్బందితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయం పనిచేయాలన్నారు.



# యువత మంచి మార్గంలో నడవాలి

*తిప్పర్తి,16 జనవరి,ప్రభాతవార్త:*

యువత మంచి మార్గంలో నడవాలని,క్రీడలలో రాణించి ఉపాధి అవకాశాలు పొందాలని నల్లగొండ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు,ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ అన్నారు.సోమవారం తిప్పర్తి మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులుగా 25 వేలు,12 వేలు,7వేలు,కన్సోలేషన్ బహుమతి 4వేలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,శారీరకదృఢత్వాన్ని, స్నేహభావాన్ని కలిగిస్తాయని అన్నారు.వచ్చే సంవత్సరం తిప్పర్తి మండల కేంద్రంలో మరోసారి పెద్ద ఎత్తున క్రీడలు ప్రారంభిస్తామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దేశానికి ఆదర్శంగా నిలిచి అనేక సంక్షేమ పథకాలతో పాటు, క్రీడలు,యువతకు ప్రోత్సాహకాలతోపాటు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.ఖమ్మంలోజరగబోయే బిఆర్ఎస్ సభకు హాజరుకావాలని అన్నారు.యువతకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆవుల జానయ్య, శంకర్, సైదులు, యాదయ్య,నిర్వాహకుల వడ్డేపల్లి మురళి, శ్రీనివాస్, ఓమయ్య, మహ్మద్ జానీ, సాగర్, రవివర్మ,తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకృష్ణ దేవాలయంలో పత్యేక పూజల

*మిర్యాలగూడ రూరల్, జనవరి 16 ప్రభాతవార్త*

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని అదివారం పట్టణంలోని గీతామందిరంలో రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ దేవాలయంలో



మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అలయ కమిటి చైర్మన్ బండారు కుశలయ్య భాస్కర్‌రావును అలయ మర్యాదలతో సాదారంగా అహ్వానించి పూల శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వేద పండితులు అయనకు అశీర్వచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చీదెళ్ల సత్యవేణిశ్రీనివాస్(అయిల్), వెంకటేశ్వర్లు, పాండు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# లక్‌పతినాయక్‌కు ఘననివాళి

*త్రిపురారం, జనవరి 16 ప్రభాతవార*

అభ్యుదయ భావాలతో అదర్శనీయమైన అంశాలను విద్యార్థులకు బోధించి భావిభారత పౌరులుగా తీర్చిద్దిన యుటిఎఫ్ నాయకులు, మాజీ గెజిటెడ్



ప్రధానోపాధ్యాయులు పానుగోతు లక్‌పతినాయక్ సేవలు చిరస్మరణీయమని ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. సోమవారం లక్‌పతినాయక్ స్వగ్రామంలో ఏర్పాటు చేసిన స్థూపం వద్ద 2వ వర్ధంతి సందర్భంగా సోషల్ వెల్ఫేర్ డిప్యూటి సెక్రటరీ(అకాడమీ) భూక్యా సక్రునాయక్‌తో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ బాలాజీనాయక్, ఎఎంసి మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వీగిన అశ్వాస తీర్మాణం

*త్రిపురారం, జనవరి 16 ప్రభాతవార్త*

మండలంలోని బెజ్జికల్ ఉపసర్పంచ్(ప్రస్తుత ఇంచార్జి సర్పంచ్)



గజ్జెల కోటిరెడ్డిపై ప్రతిపాదించిన అశ్వాస తీర్మాణం వీగిపోయినట్లు జిల్లాఉప ఎన్నికల అధారిటీ, మిర్యాలగూడ అర్డీఓ బి.చెన్నయ్య తెలిపారు. ఉపసర్పంచ్‌పై గత నెల 20న తమ కార్యాలయంలో వార్డు సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సభ్యులకు సమావేశ తేది నోటీసుల ద్వారా సమాచారం ఇచ్చి అ మేరకు సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో అవిశ్వాస తీర్మాణానికి ఉదయం 11గంటలకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సమావేశానికి అవసరమైన కోరం లేకపోవడంతో నోటీసులు తీసుకున్న సభ్యులు సమావేశానికి హాజరు కాకపోవడంతో నోటీసులను రద్దు పరుస్తూ అవిశ్వాసం వీగినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ అర్.అలివేలమంగమ్మ, తహశీల్దార్ కెసి ప్రమీల, ఎంపిఓ దూపాటి బిక్షంరాజు, ఎంఅర్ఐ గుండెబోయిన సైదులుయాదవ్, పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. ఎస్ఐ గుండు శోభన్‌బాబు అధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

# మార్కండేయ స్వామి బ్రహ్మోత్సవాల కరపత్రిక ఆవిష్కరణ

## -పత్రికను ఆవిష్కరించిన దేవాలయ చైర్మన్ బడుగు చండీకేశ్వర్



భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త: భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని పద్మశాలీల ఆరాధ్య దైవమైన మార్కండేయ స్వామి 46వ బ్రహ్మోత్సవాల కరపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ధర్మకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కరపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల సోమవారం 23 నుండి 31వ తేదీ మంగళవారం వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం 23న పవిత్రోత్సవాలు, 24న మార్కండేయ స్వామి జన్మదినం వేడుకలు, 25న విఘ్నేశ్వర స్వామి పూజ, ధ్వజరోహణకార్యక్రమం, 26న శివ పంచాయతన యజ్ఞం, 27న లక్ష బిల్వార్చన, 28న లక్ష గాయత్రి మహా యజ్ఞం, సాయంత్రం భద్రావతి భావన ఋషుల కళ్యాణం, 29న పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, 30వ తేదీ సహస్ర ఘటా అభిషేకం, 31 తేదీ రథోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని బ్రహ్మోత్సవాలకు పట్టణ, మండల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు భోగచంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి మంగళపల్లి రాజా రమేష్, ధర్మకర్తలు మంగళపల్లి రమేష్, భారత బాలరత్నం, పాలాది యాదగిరి, సీత కృష్ణ, భువనగిరి యాదగిరి, భోగ సిద్ధిరాములు, గోలి యాదగిరి, గుండు బాలనరసింహ, కర్నాటి భార్గవి, ఎలగందుల రాజ్యలక్ష్మి, సీత వరమ్మ, పట్నం పారిజాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

## మున్సిపల్ కమీషనర్ రమణాచారి

నల్లగొండఅర్బన్,16జనవరి,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18నుండి ప్రారంభిస్తున్న కంటివెలుగు కార్యక్రమంలో ప్రతి వార్డునుండి 18సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు,కంటి అద్దాలు పొందాలని మున్సిపల్‌కమీషనర్ కెవి. రమణాచారి అన్నారు. సోమవారం మున్సిపల్ సమావేశ మందిరంలో ఆశా కార్యకర్తలు,ఆర్‌పిలు,వార్డు ఆఫీసర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు కార్యక్రమాన్ని ఈ నెల 18న కెసిఆర్ ప్రారంభించిన అనంతరం 19న నల్లగొండ మున్సిపాలిటీలో కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు. వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వందరోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు ఉదయం 9నుండి సాయంత్రం 4గంటలవరకు 10రోజులు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. పట్టణంలోని 48వార్డులలో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి రోజు 150మందికి కంటి పరీక్షలు చేయాలని వైద్యఆరోగ్య శాఖ అధికారులు నిర్ణయించినట్లు తెలిపారు.త్రి వార్డు ఆఫీసర్లు ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని అన్నారు. మెప్మా ఆర్‌పిలు, ఎస్‌హెచ్‌జిలు ప్రతి ఇంటికి వెళ్లి కార్యక్రమం గురించి తెలియజేస్తారని ఆశా కార్యకర్తలు అంజేసిన ఆహ్వాన పత్రికలో వివరాలు పరిశీలించి మరోసారి కుటుంబ సభ్యులకు తెలియజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాములు, డీ అశోక్, ఏసిపి ప్రసాద్ మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జానకళ్యాణ్ దివాస్ వేడుకలు

చింతపల్లి,16జనవరి ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని బిఎస్‌పి పార్టీ అధినేత్రి బెహన్‌కుమారి మాయావతి 67వ జన్మదిన వేడుకల సందర్భంగా జానకళ్యాణ్ దివాస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన సమాజ్‌వాది పార్టీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు ఎర్ర కృష్ణ జాంభవ్ పాల్గొని కేక్‌కట్‌చేసి మాట్లాడుతూ భావి భారత ప్రధాని , బహుజనుల భరోసా నాయకురాలు ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు బెహన్‌కుమారి జన్మదిన వేడుకలు మండలంలో నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.రాబోయే ఎన్నికల్లో బిఎస్‌పి గెలుపుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు బిఎస్పీ నాయకులు మల్లికార్జున ప్రకాష్, అంబేద్కర్, రామకృష్ణ, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదారంగనాయకస్వామి కళ్యాణం

## పవళింపు సేవ, ఊరేగింపు

నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో గత నెల రోజులుగా కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలలో భాగంగా గోదా రంగనాయకస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం భక్తజనుల సందోహం మధ్య శాస్త్రోక్తంగా, వైభవోపేతంగా ఆలయ అర్చకులు కారంపూడి సంపత్‌కుమారాచారి దంపతులు, ఆలయ చైర్మన్ బండారు శ్రీనివాసులు గీతల ఆధ్వర్యంలో నిర్వహించారు.స్వామి అమ్మవార్ల కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ కన్నులవిందుగా తిరుకళ్యాణం నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని కళ్యాణోత్సవాన్ని తిలకించి తరించారు.ఆదివారం స్వామి వారికి పవళింపు సేవ, అనంతరం ఊరేగింపు నిర్వహించారు.దాతల సహకారంతో కళ్యాణోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఉత్సవాలలో స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, దాతలు, కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులు,గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి క్రికెట్ పోటీలు

వలిగొండ, ప్రభాతవార్త :

మండలంలోని మాందాపురం గ్రామంలో ఎన్ఆర్ఐ సొలిపురం శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని మాందాపురం, లింగరాజుపల్లి, పొద్దుటూరు, ఎదుల్లగూడెం, నాతాళ్లగూడెం పరిధిలోని నిర్వహించిన క్రికెట్ పోటీలలో సోమవారం లింగరాజుపల్లి మొదటి బహుమతి, నాతాళ్లగూడెం ద్వితీయ బహుమతి సాధించడం జరిగింది.నాతాళ్ళగూడెం సర్పంచ్ ఉలిపే మల్లేశం, ఎంపీటీసీ మేడే నర్సింహ్మ, క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఘనంగా నృసింహుని గరుడ వాహన సేవ

మట్టంపల్లి జనవరి 16 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామివారి గరుడ వాహన సేవను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారంఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్ట పల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు,పద్మనాభాచార్యులు,బదరీనారాయణచార్యులు, లక్ష్మీ నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# ఇంద్రియాలలో వింత గొర్రె పిల్ల జననం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



వింత గొర్రె పిల్ల జననం సంఘటన పోచంపల్లి మండలం ఇంద్రియాల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామవాసి పర్వతం మత్స్యగిరి తెలిపిన వివరాల ప్రకారం పోషాలపు నాగేష్ ఆయన మేకలను, గొర్రెలను పెంచుకుని జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఉదయం ఓ గొర్రె ఒక వింత గొర్రె పిల్లకు జన్మ నిచ్చింది. ఆ గొర్రె పిల్లకు ఒక మనిషి తలరూపు మాదిరిగా ఒకే తలతో ఎనిమిది కాళ్లతో రెండు ఎదలు అతుక్కుని ఉన్నట్లుగా ఉంది. పుట్టిన వెంటనే ఆవింత గొర్రెపిల్ల చనిపోయింది. తల్లి గొర్రె ఆరోగ్యంగానే ఉంది. ఇలాంటి సంఘటన ఎప్పుడు జరగలేదని, చూడలేదని, ఈ వింతను చూడ్డానికి గ్రామస్తులు బారులు తీరారు.

# రామోజు షణ్ముఖకు బిజెపి రాష్ట్ర నాయకుడి పరామర్శ

నల్లగొండఅర్బన్,16జనవరి,ప్రభాతవార్త:



హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకుడు శ్రీరామోజు షణ్ముఖను బిజెపి రాష్ట్ర నాయకులు డా.నాగం వర్షిత్‌రెడ్డి దంపతులు సోమవారం ఆసుపత్రిలో పరామర్శించి ,వైద్యఖర్చుల నిమిత్తం 50వేల రూపాయలను అందజేశారు.మెరుగైనవైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.ఏ సహాయమైనా అందిస్తానని, అధైర్యపడవద్దని అన్నారు.

# షేక్ మైబు భార్య మృతి బాధాకరం

చింతపల్లి,16జనవరి ప్రభాతవార్త :



చింతపల్లి మండల కుర్మేడు గేట్‌కి చెందిన షేక్‌మైబు భార్య అకాల మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటేరెడ్డి అన్నారు. మైబు ఇంటివద్ద ఆమె పార్థీవ దేహానికి నివాళులర్పించారు. ఆయన వెంట మండల మైనార్టీ అధ్యక్షుడు చాంద్ పాషా, బిఆర్ఎస్ నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్, ఈరటి మల్లేష్, కేతావత్ జగన్, సిమర్ల శ్రీను యాదవ్, మహేష్, తదితరులు ఉన్నారు.

# ఖమ్మంలో జరుగు బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు భారీగా తరలి రావాలి

**- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

*మేళ్ళచెరువు జనవరి 16 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో సోమవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ మండలస్థాయి సమావేశంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ ఈనెల 18న ఖమ్మంలో జరుగు భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ఆవిర్భావసభకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమాను లు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ మోడీ పరిపాలన విధానాలు ప్రజా వ్యతిరేకం గా ఉన్నాయని తీవ్రస్థాయిలో దు య్యబట్టారు. దేశ అభివృద్ధి కోసం బిఆర్ఎస్‌పార్టీని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, సూరిశెట్టి బసవయ్య,



బాల వెంకటరెడ్డి, ఇ ప్రాన్ సా హెబ్, బచ్చు శ్రీనివాసరెడ్డి, కూన్‌రెడ్డి శ్రీనివాసరెడ్డి, భారీ సంఖ్యలో నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# నందీశ్వరునికి ఘనంగా అభిషేకములు

*మేళ్ళచెరువు జనవరి 16 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరిసమేత శ్రీస్వయంభు శ ం భులింగేశ్వరస్వామివారి ఆలయంలోసోమవారంసంక్రాంతి,కనుమకార్యక్రమ ల లో భా గం గాన ం దీ శ్వరస్వామివారికి పంచామృతాభిషేకములు, విశేష అర్చనలు,శివపార్వతులకు మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయిఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొంకపాక వెంకటేశ్వరశర్మ,శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నర్సింహారెడ్డి, కొండారెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వాసవి, వనితాక్లబ్ ఆధ్వర్యంలో అన్నదాతలకు సన్మానం

*నేరేడుచర్లటౌన్ జనవరి 16 ప్రభాతవార్త*

రైతే రారాజు, రైతు లేనిదే రాజ్యం లేదు, దేశానికి వెన్నెముక అనేనానుడిలను ఆదర్శంగా తీసుకొని సంక్రాంతి పం చివరిరోజైన కనుమ రోజు సోమవారం నేరేడుచర్లలో వాసవి, వనితాక్లబ్ ఆధ్వర్యంలో రైతులను ఘనంగా సన్మానించారు. రైతులు దొంతిరెడ్డి పెదరాంరెడ్డి, గుర్రం జాన్‌రెడ్డి, మల్లిరెడ్డి సైదిరెడ్డి, పోరెడ్డి శ్రీరాంరెడ్డి, గుండెబోయిన వెంకన్న, ఒగ్గు సైదులును శాలువాలతో ఘనంగా సన్మానించి నూతన దుస్తులను అందజేశారు. అనంతరంపెదరాంరెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణ, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ రాచకొండ విజయలక్ష్మి, వాసవి, వనితాక్లబ్‌ల అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలతాకోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గజ్జెల కోటేశ్వరరావు, కోశాధికారులు పోలి శెట్టి అశోక్, ఈగా భాగ్యలక్ష్మి, సోమప్ప దేవాలయ కమిటి చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు,పట్టణ ఆర్యవైశ్య మహి ళ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, మాజీ జోన్ చైర్మన్ కందిబండ శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు మురారిశెట్టి



రమేష్, ఊటూ క్రి నటరాజ్, మాజీ ప్రధాన కార్యదర్శి పాల్వాయి గోపాలకృష్ణ, తడకమళ్లపరమేశం, భువనగిరి అ ంజయ్య, భువనగిరి కళావతి, కొత్త పద్మ, లకుమారపు సువర్ణ, జగిని నర్సకుమారి, కురువెళ్లసంధ్య,శ్రీరాం ధన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎంపిపి తాటికొండ జన్మదిన వేడుకలు



*నేరేడుచర్లటౌన్ జనవరి 16 ప్రభాతవార్త*

స్వాతంత్ర్య సమరయోధుడు, నేరేడుచర్ల మాజీ సర్పంచ్, మాజీ ఎంపిపి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ తాటికొండ రామనర్సింహారెడ్డి 99వ జన్మదిన సంబరాలను ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పాత నేరేడుచర్లగ్రామస్థులు, అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి పూలమాలలతో,శాలువాలతో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్ చందమళ్లజయబాబు,మాజీ సర్పంచ్‌లు కొణతం సత్యనారాయణరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, చెరువు సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ కొణతం సీతారాంరెడ్డి, నాయకులు పిడమర్తి రాజు,ఎడవెల్లి నర్సిరెడ్డి, కొణతం చినలచ్చిరెడ్డి, జెట్టి వెంకన్న, బొడ్డుపల్లి సుందరయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయబద్ధంగా సంక్రాంతి పండుగ

*నేరేడుచర్లరూరల్ జనవరి 16 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలకేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో గత మూడు రోజులు భోగి, కనుమ, సం క్రాంతి పండుగలను సాంప్రదాయబద్ధంగా ఘనంగా ఇంటింటా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ఆడ పిల్లలను,కొత్త అల్లుళ్లను పండుగకు పిలిచి నూతన వస్త్రాలందించి భోగి మంటలతో, రేగిపండ్లు పిల్లలకు పోసి అరిసెలు, తెలగాణ సాంప్రదాయబద్ధమైన పులగం, తెలంగాణ వంటకాలతో ఘనంగా భోగిమంటలు వేసుకొని సంతోషంతో సంక్రాంతి పండుగను జరుపుకున్నారు.

# కంటి వెలుగుపై పరిశీలన నిర్వహిస్తున్న డిఎంహెచ్‌వో



*తిరుమలగిరి జనవరి 16 ప్రభాతవార్త*

ఈ నెల 18 నుండి నిర్వహించే రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణను సూర్యాపేట జిల్లా డిఎంహెచ్‌వో డా.కోటాచలం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ప్రతిఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొని అవసరమైన వారు అద్దాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడానికి జిల్లాలో50 టీంలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షలకు కావలసిన అన్ని రకాల సామాగ్రిని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో బిచ్చునాయక్, ఎంఎన్‌హెచ్ డా.ప్రణవి, సూపర్‌వైజర్ రామచంద్రు, లలిత, నర్సింహారావు, యశోద, సుజాన, సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయండి

*తిరుమలగిరి జనవరి 16 ప్రభాతవార్త*

రేపు ఖమ్మంలో జరిగే సభను విజయవంతం చేయాలని తిరుమలగిరి మున్సిపాల్టీ ఉపాధ్యక్షులు కందుకూరి లక్ష్మ య్య తెలిపారు. బిఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు బహిరంగసభను విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు, రైతు సంక్షేమపథకాలు,ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీలనే బేదాభిప్రాయం లేకుండా సంక్షేమ అభివృద్ధి పథకాలు ఇస్తున్న ఘనత కెసిఆర్‌దని అన్నారు. దళితులకు దళితబంధు, రాబోయే రోజులలో గిరిజనులకు గిరిజన బంధు, అవేకాకుండా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబ ంధు, రైతు బీమాలాంటి అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్‌దేనని, దేశం మొత్తం బిఆర్ఎస్ వైపు చూస్తు ందన్నారు.

# సమీర్ మరణం బాధాకరం

**- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 16 ప్రభాతవార్త*



మండలంలోని మగ్గిగూడెం గ్రామానికి చెందిన సమీర్ (7) ఆదివారం పతంగి ఎగురవేస్తు డాబాపై నుండి కిందపడి చనిపోవడం బాధాకరమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. షేక్ హిమాంస కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఉంటుందని జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ముడెం . చినా న్రి సమీర్ మరణంబాధాకరమని చిన్నారిని బతికించడం కోసం చాలా ప్రయత్నం చేశాం, అయినా ప్రయత్నం ఫలించలేదు. ముక్కుపచ్చలారని చిన్నారి సమీర్ పవిత్ర హృదయానికి శాంతిచేకూరాలని వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరారు. సమీర్ పార్థివదేహాన్ని సర్పంచ్ గల్లా సైదులు, గ్రామశాఖ అధ్యక్షుడు ఎండి.ముజీబ్, వార్డు మెంబర్లు తోట భిక్షం, గల్లా వెంకన్న, జానకి లక్ష్మీనారాయణ, జానీపాషా, సలీం, బాబా, మూర్తిజా, అశోక్, నాగరాజు, మసూద్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

# మేడారం గ్రామంలో ముగ్గుల పోటీలు



*నేరేడుచర్లరూరల్ జనవరి 16 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో భారత రాష్ట్రసమితిపార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. సుమారు 200 మందికి పైగా మహిళలుముగ్గుల పోటీలో పాల్గొన్నారు. విజేతలైన వారికి బహుమతులతోపాటు ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సుంకరబోయిన స్వాతి మధు, బక్కయ్యగూడెం ఉపసర్పంచ్ కరణం నర్సయ్య, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, నాయకులు భూషయ్య,వెంకటేశ్వర్లు, శ్రీరామయ్య, సీతయ్య, శ్రీను, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ టౌన్ ఎస్ఐపై బదిలీ వేటు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ టౌన్ ఎస్ఐ తిరుపతి ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ అయ్యారు. ఇటీవల శివమాల ధరించిన ఓ భక్తుడిని కొట్టిన ఘటనలో టౌన్ ఎస్ఐ తిరుపతిని ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ చేస్తూ పూర్తి స్థాయి విచారణకు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాలు జారీ చేశారు.

## స్మశాన వాటికలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వినతి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని ముస్లిం స్మశాన వాటికలో పిచ్చిమొక్కలు తొలగించి పారిశుద్ధ్య పనులు చేపట్టి సౌకర్యాలు కల్పించాలని మర్కాజి ఇంతేజామి ఇస్లామియా కమిటి అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా సోమవారం మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు పెరగడం ఎవరైనా మృతి చెందితే అంత్యక్రియలు నిర్వహించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్మశాన వాటిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయించాలని, విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్, ఫినాయిల్‌తో పరిసరాలను శుభ్రపరచాలని, వసతులు కల్పించాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి ఉపాధ్యక్షుడు మహ్మద్ షకీల్, ఫారుక్, ఆలీ మీర్జాబేగ్ షేక్, షేక్ సాదిక్, సయ్యద్ సిరాజ్, మహ్మద్ అఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన


మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని వాల్గొండ గ్రామా పంచాయితీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై సోమవారం ఎంపిపి కాటిపెల్లి సరోజన ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈనెల 18న కంటి వెలుగు పథకాన్ని వాల్గొండ, గుండంపల్లి గ్రామాల్లో ప్రారంభమవుతుందని కంటి సమస్యలు ఉన్న వారికి తగు పరీక్షలు నిర్వహించి అవసరమైతే చికిత్స చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వాహని, సర్పంచ్‌లు ధనరేకుల మల్లు, దండిగ గంగు, ఎంపిటిసి సుజాత, మంజుల, ఉపసర్పంచ్‌లు , కంటి వెలుగు ఇంచార్జిలు, నాయకులు కాటిపెల్లి ఆదిరెడ్డి, సంతోస్‌యాదవ్, దండిక రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసిని పరామర్శించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం కోర్కల్ ఎంపిటిసి సంగ స్వరూప - సమ్మయ్యల కుమారుడు సంగ అజయ్ అనారోగ్యంతో హన్మకొండలోని అజార హస్పటల్‌లో చేరాడు. కాగా చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులను హుజురా బాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ పరామర్శించి ఓదార్చి బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి వరలక్ష్మి స్వామి యాదవ్, బిఆర్ఎస్వీ నాయకులు చిన్నాల శ్రీకాంత్, దాముఖ వినీత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబం పండుగలు

## కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



సంస్కృతి సాంప్రదాయాలకు తెలంగాణ పండగలు ప్రతిబింబమని జూలపల్లి జడ్పీటీసీ, కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పద్మశాలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్ అన్నారు. సుల్తానా బాద్ మున్సిపల్ పరిధిలోని పూసాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా వివిధ రూపాలలో ముగ్గులను కలర్స్‌తో చక్కగా వేశారు. 45మంది మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. మొదటి బహుమతి పురం శృతి 6వేలు, రెండవ బహుమతి నల్ల మౌనిక 5వేలు, మూడవ బహుమతి నల్ల సంధ్య 4వేలు ముగ్గుల పోటీల్లో న్యాయ నిర్ణేతల సమక్షంలో విజేతలుగా గెలువగా వారికి నగదు ప్రోత్సకాన్ని బొద్దుల లక్ష్మణ్ అందించారు. పోటోల్లో పాల్గొన్న మహిళలందరికీ బహుమతలు అందజేశారు. ఈ సందర్భంగా బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ సంక్రాంతి పండగ అనగానే మహిళలు ముగ్గులు ఎంతో ఇష్టంగా తమ ఇంటిముందు చక్కగా కలర్లతో వేసుకుంటారని, తెలంగాణ లోని అన్ని పండగలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్ర మాలు చేపడుతున్నామని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మర్ బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, చీకట్ల రాజయ్య, వల్స భాస్కర్, అంజయ్య, యూత్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి డివిజన్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి డివిజన్ కేంద్రంతో పాటు మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో సంక్రాంతి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం వేళల్లో ఇంటి ఆవరణలలో అందమైన ముగ్గులను వేసి అలంకార ప్రాయంగా తీర్చిదిద్దారు. స్నానమాచారించి ఆలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇళ్ళల్లో బంధువులు ఒకరినొకరు కలుసుకుని శుభాకాంక్షలు తెలుపుకుని అనందంగా గడిపారు. అలాగే పిండి వంటలు తయారు చేసుకుని భోజనాలు చేశారు. అలాగే యువత, పిల్లలు పతాంగిలు ఎగురవేసి పండగ వాతావరణాన్ని కల్గించారు. పలు వ్యాపార సంస్థలల్లో ఉద్యోగులు అందంగా అలంకరించుకుని పండుగ సంబురాలను జరుపుకున్నారు. కాగా ఆలయాలు భక్తుల తాకిడితో మారుమ్రోగి పోయింది. మొత్తానికి సంక్రాంతి వేడుకల్లో ప్రజలు, యువత, చిన్నారులు పాల్గొని సంబురాలతో జరుపుకున్నారు.

## వినికిడి యంత్రం అందజేత

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కర్ణాల శ్రీకాంత్‌కు వినికిడి యంత్రానికి అందజేసినట్లు ఎంపీపీ చంద్రయ్య తెలిపారు.సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో శ్రీకాంత్‌కు వినికిడి యంత్రాన్ని అందజేయగా, తనకు యంత్రం వచ్చేలా కృషి చేసిన అధికారులకు,ఎంపీపీకి శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, ఏపీఎం దేవరాజు,దివ్యాంగుల సంఘం నాయకులు పల్లం నర్సయ్యలు పాల్గొన్నారు.

## కంటి వెలుగుపై అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన కంటి వెలుగుపై యువజన సంఘాలు గ్రామీణ స్థాయిలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ మేరకు మండల పరిధిలోని రెవెల్లి హనుమాన్ యూత్ క్లబ్ సభ్యులు కంటివెలుగుపై ముద్రించిన వాల్‌పోస్టర్‌ను యువజన సంఘాల సమితి జిల్లా అద్యక్షులు బందారపు అజయ్‌కుమార్ గౌడ్ అవిష్కరించగా పలు యువకులు ఇంటింటికి తిరుగుతూప్రచారాన్ని చెపట్టారు. యువకులు దగ్గరుండి కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు బిల్లాడి అనిల్‌రెడ్డి, అంతగిరి సతీష్, బందారపు మహేష్, గ్యాజంగి అనీష్,ఊకంటి జితేందర్ రెడ్డి, సిపెల్లి సుమన్, చెగంటి మహేష్, గడ్డం మణిదీప్ రెడ్డి, బందారపు మణికంఠ, సీపెల్లి నవీన్, బందారపు మనోజ్, నాంపెల్లి సందీప్, నాంపెల్లి సంతోష్, సుద్దాల సాయిక్రిష్ణ, తదితరులు పాల్గోన్నారు.

## నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా

### -బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య

కోనరావుపేట,ప్రభాతవార్త



నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసాగా నిలుస్తుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య అన్నారు.సోమవారం కోనరావుపేట మండలం కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం షసహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఖరీదైనా,మెరుగైనా వైద్య సేవలందించేందుకు సీఎం సహాయ నిధి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ నిధితో ప్రతి పేదోడికి వైద్య సేవలు పొందెందుకు వీలుటుందన్నారు. గ్రామానికి చెందిన స్వప్నకు రూ.34 వేలు,రాములుకు రూ.28 వేలు,అఖిలకు రూ.14వేలు, రాజుకు రూ.24 వేలు, రాణి రూ.15 వేలు,మురళికి రూ. 12వేలు, రాజయ్యకు రూ. 26వేల చెక్కులను అందజేశారు. ఈ నిధుల కోసం కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు, జడ్పీ చైర్మన్ అరుణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్యలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేఖా, ఎంపీటీసీ చారీ, బీఆర్ఎస్ నాయకులు సంతోష్,శంకర్‌గౌడ్,రమేష్‌రెడ్డి,లక్ష్మన్ తదితరులు ఉన్నారు.

## భూపాలపట్నంలో గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ మేరకు సంక్రాంతి సెలువుల సందర్భంగా వివిధ ప్రాంతాలలో చదువుకుని పండగకు గ్రామానికి చేరుకునే యువత గ్రామంలో ఉండే యువతకు అహ్లాదకరమైన స్నేహపూర్వకమైన క్రికెట్ టోర్నమెంట్‌ను గత పది సంవత్సరాలుగా మండల పరిషత్ ఉపాధ్యాక్షురాలు మునిగాల విజయలక్ష్మి చందు ఆద్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో భూపాలపట్నంలోని సెయింట్ మథర్‌థెరిస్సా ఇంగ్లీష్ మీడియం పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 14, 15 తేదిలలో గ్రామస్థాయి క్రికెట్‌టోర్నమెంటును నిర్వహించారు. ఆరు టీములు క్రికెట్ పోటీలలో పాల్గోన్నాయి. ముఖ్య అథితిగా చొప్పదండి జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, గ్రామ సర్పంచ్ ఏలేటి లావణ్య తిరుపతి రెడ్డి, ఉపసర్పంచ్ బైరగోని కిట్టు గౌడ్, మాజీ సర్పంచ్ తోడేటి డేవిడ్, నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గోనగా గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

**: ఎస్ఐ యాకన్న**

*గుండాల, జనవరి 16 ప్రభాతవార్త*



జుగ్రామీణ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని స్థానిక ఎస్ఐ డి.యాకన్న అన్నారు. సోమవారం ఆయన మండంలోని వస్తా కొండూరు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు ఆయన బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు జాతీయ సమైఖ్యతతో పాటు స్నేభావాన్ని పెంపొందిస్తాయన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రీడలు నిర్వహించిన నిర్వాహకులను ఎస్ఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మహేశ్వరం మహేందర్‌రెడ్డి, సర్పంచు పిట్టల హేమలత పూర్ణచందర్, మాజీ సర్పంచు పిట్టల సోమయ్య, ఉప సర్పంచు పాలవెందుల లక్ష్మయ్య, పిఇటిలు పిట్టల రవికుమార్, సిహెచ్.మల్లేశం, స్థానిక నాయకులు తదితరులున్నారు.

## క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన బోడ్డు గోపాల్‌గౌడ్

*దేవరకొండ,16జనవరి,ప్రభాతవార్త:*



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని తాటికోల్ గ్రౌండ్‌లో సోమవారం కాచారం గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ సీజన్ -2క్రికెట్ టోర్నమెంటును తాటికోల్ పిఏసిఎస్ డైరెక్టర్ ,టిఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్ టాస్‌వేసి ప్రారంభించారు. 2రోజులు జరిగే ఈ పోటీలో కాచారం కింగ్స్,కాచారంస్టార్స్, కాచారంరైడర్స్ జట్లు పాల్గొననున్నాయి.విజేతలకు ప్రథమ బహుమతి10116, షీల్డ్ ముదిగొండ హరిదాస్, ద్వితీయ బహుమతి 5116,షీల్డ్ నేనావత్ కుమార్‌నాయక్ స్పాన్సర్ చేయనున్నారు. ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు తమ నైపున్యాన్ని ప్రదర్శించి గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఎదగాలని ఆయ ఆకాంక్షించారు. అదేవిదంగా మీ ప్రాంతానికి , తల్లిదండ్రులకు పేరుతేవాలని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటమిలు సహజం అని , స్నేహపూర్వకంగా మెలగాలని క్రీడాకారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పబ్బు సైదులు, పాషా, విన్నర్స్ ముదిగొండ మున్నా ,బత్తుల నరేందర్, జక్కుల జగన్; బత్తు మల్లేష్, ముదిగొండ శ్రీను, సైదులు, కాచారం గ్రామ యువత, తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి

**ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

*దేవరకొండ,16జనవరి,ప్రభాతవార్త:*



యువత స్వయం శక్తితో ఎదగాలని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. దేవరకొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన మాస్టర్స్ డిజిటల్ షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసురావడం జరిగిందని అన్నారు. జెడ్‌పిటిసి మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, వైస్ చైర్మన్ రహత్ అలీ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకట్‌గౌడ్, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ,ఎన్‌విటి,ఎస్‌టివో ఐడి ప్రసన్న, గాజుల రాజేష్, ఇలియాస్, హన్మంత్, శ్రీనివాస్‌గౌడ్, జాన్సన్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే క్రీడా పోటీలు

**- బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**- విజేతలకు బహుమతుల ప్రదానం**

*ముత్తారం, ప్రభాతవార్త.*

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు, మంథని నియోజక వర్గ ఇన్‌ఛార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. చంద్రుపట్ల అనసూయమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని సీతంపేట గ్రామంలో నిర్వహించి క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ముఖ్య



అతిథిగా హాజరయ్యారు. క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ రాణా ప్రతాప్ 11, సీతంపల్లి 11 జట్లకు మధ్య పోటీ జరిగింది. ఈ మ్యాచ్‌లో సీతంపల్లి జట్టు విజేతగా నిలిచింది. మొదటి బహుమతిగా సీతంపల్లి జట్టుకు 5వేల రూపాయలు, రన్నర్‌గా నిలిచిన రాణా ప్రతాప్ జట్టుకు 2వేల రూపాయల నగదు బహుమతులను చంద్రుపట్ల సునీల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యం, మానిసకోల్లాసానికి దోహద పడుతాయని, యువత చదువులతో పాటు క్రీడా రంగంలో సైతం రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులిపాక నగేష్, ఆర్గనైజర్ తోట నాగరాజు, సీనియర్ నాయకులు ఈదునూరి మల్లయ్య, యువ నాయకులు జక్కుల ప్రవీణ్, జక్కుల సుధీర్, అజయ్, తిరుపతి, జక్కుల సునీల్, రాపెల్లి రమేష్, ఈదునూరి కుమార్ తదిత రులున్నారు.

## విజ్ఞాన విహారయాత్రకు బుగ్గారం విద్యార్థులు

*బుగ్గారం,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు,ఉపాధ్యాయులు విజ్ఞాన విహారయాత్రకు వెళ్లారు. కాళేశ్వరం, రామప్ప, లక్నవరం,వరంగల్,వెయ్యి స్థంభాల ఆలయాలతో పాటు, చారిత్రక ప్రదేశాలను సందర్శించారు. లక్నవరంలో రోప్‌వే పై నడిచి అబ్బుర పడ్డారు.బోటింగ్ చేసి ఆనందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాల గంగాధర్,ఉపాధ్యాయులు లచ్చయ్య, సత్యనారాయణ, సత్యం,అశోక్,రిమ్ల హాసన్,కృష్ణవేణి,పిఈటి వేణు,శ్రీనివాస్,పురుషోత్తం పాల్గొన్నారు.

## నృసింహాలయాన్ని దర్శించుకున్న కోరుట్ల ఎమ్మెల్యే

*ధర్మపురి, ప్రభాతవార్త :*



ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో అర్చకులు, వేద పండితులు అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేషవస్త్రాన్ని అందించారు. దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యుడు అక్కనపల్లి సురేందర్, వేముల నరేష్, గుడిశెట్టి రవీందర్, గుంపుల రమేష్, టిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు ఆకుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బొడ్డు రమేష్‌గౌడ్ స్మారక క్రికెట్, ముగ్గుల పోటీలు



*దేవరకొండ,16జనవరి,ప్రభాతవార్త:*

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బొడ్డు రమేష్‌గౌడ్ స్మారకార్థం మండలంలోని తాటికోల్ గ్రామ పంచాయితిలో బొడ్డు మల్లేష్ ఆధ్వర్యంలో గత 3రోజులుగా నిర్వహించిన క్రికెట్, ముగ్గుల పోటీలు సోమవారం ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక గ్రామ సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి బాల నారాయణగౌడ్‌లు హాజరయ్యారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాముల రవిగౌడ్,ఎంపిటిసి జూలూరు ఉత్తరమ్మ, వార్డు మెంబర్ ఎరుకల అశోక్, మాజి ఎంపిటిసి అంజయ్య, పబ్బు సైదులు, పాషా, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పంచ కళ్యాణం

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణం స్థానిక అరవింద్‌నగర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా కొత్తపెల్లి శ్రీనివాస్ భవాని,కొత్తపెల్లి నాగభూషణం తనూజ ఆధ్వర్యంలో సోమవారం పంచ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.అనంతరం తీర్థ ప్రసాదాలు,అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సత్సంగ్ సభ్యులు,తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు.

## గట్టు శ్రీనివాస్‌కు డాక్టర్ రెట్

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన గట్టు శ్రీనివాస్‌కు డాక్టరేట్ లభించింది. కాకతీయ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ సోషలాలజీలో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ తాటికొండ రమేష్ సహకారంతో డిపార్ట్మెంట్ ఆఫ్ సోషలాలజీలో భాగంగా తెలంగాణ లోని ట్రైబల్స్‌ఏరియాలో ఉన్న విద్యా విధానంపై అధ్యాయం చేయగా గట్టు శ్రీనివాస్ కు డాక్టర్ రేట్ పొందగా సందర్భంగా సోమవారం పెగడపల్లి గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్ ఆధ్వర్యంలో గట్టు శ్రీనివాస్‌ను గ్రామస్థులు,సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పెగడపల్లి గ్రామానికి చెందిన గట్టు శ్రీనివాస్ హ్యాండీక్యాప్ అయిన తెలంగాణ ట్రైబల్స్ ఏరియాలో ఉన్న విద్యా విధానం చేసి డాక్టర్ రేట్ సాధించడం అభినందనీయమన్నారు. గట్టు శ్రీనివాస్ మరెన్నో డాక్టర్ రేట్లయి సాధించి ఉన్నతమైన మంచి ఉద్యోగం సాధించాఆలని వారు ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుముఖం నిర్మల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ గొడుగు రాజకొమురయ్య, ఉపసర్పంచ్ సుఖేందర్‌రెడ్డి, జంగా శ్రీనివాస్‌రెడ్డి,దూలం రాజు,బోలమైన శ్రీనివాస్,గోపగాని శ్రీకాంత్,రాజేష్ ఖన్నా,బూర్ల తిరుపతి,కొండ శ్రీనివాస్,నక్కల గిరి తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ టౌన్ ఎస్ఐపై బదిలీ వేటు

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ టౌన్ ఎస్ఐ తిరుపతి ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ అయ్యారు. ఇటీవల శివమాల ధరించిన ఓ భక్తుడిని కొట్టిన ఘటనలో టౌన్ ఎస్ఐ తిరుపతిని ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ చేస్తూ పూర్తి స్థాయి విచారణకు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాలు జారీ చేశారు.

# జనవరి 19 నుంచి కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం

**- రాష్ట్ర ఆర్థిక, వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**- జనవరి 18న సీఎం కేసీఆర్ కంటివెలుగు కార్యక్రమంను లాంఛనంగా ప్రారంభిస్తారు**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



కంటి వెలుగు కార్యక్రమం శిభిరాలను ఈనెల జనవరి 19వ తేది నుంచి ప్రారంభిస్తామని రాష్ట్ర ఆర్థిక, వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుంచి, హైదరాబాద్ నుంచి రాష్ట్ర సీఎస్ శాంతికుమారి, డిజిపి అంజనీ కుమార్ వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వి, కమీషనర్ శ్వేతలు బీఆర్‌కె భవన్ నుంచి వెలుగు క్యాంపుల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని, దీనిని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు శాఖ తరపున తగిన భద్రత కల్పించాలని మంత్రి తెలిపారు. జనవరి 18న ఖమ్మంతో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని, జిల్లాలో జనవరి 19న ఉదయం 9 గంటలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు, జడ్పి చైర్మెన్‌లు, ఎంపిటిసి, సర్పంచ్‌లు వారి పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. జిల్లాలో కలెక్టర్, డిఎంఅండ్‌హెచ్‌వో వాట్సప్ ద్వారా ప్రతీ బృంధం సకాలంలో క్యాంపులు ప్రారంభించేలా పర్యవేక్షణ చేయాలని, జిల్లాలోని అన్ని వైద్య బృంధాలు నైట్‌హాల్ట్ చేసేలా కలెక్టర్‌లు చర్యలు తీసుకోవాలన్నారు. ఉదయం 8.45 వరకు బృందాలు క్యాంపు లొకేషన్‌కు చేరుకోవాలని మంత్రి స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆర్‌ఎంపిలు, విఓఏలను భాగస్వామ్యం చేయాలని మంత్రి సూచించారు. ప్రతీ వైద్య బృందానికి క్యాంపు నిర్వహణ కోసం అవసరమైన సామాగ్రిని, మందులు, కళ్లద్దాలు అందిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న ఎంపిడివోలు, ఎంపిఒ, తహసిల్దార్‌లు మండల ప్రత్యేకాధికారులు ప్రతీరోజు వారి పరిధిలో గల క్యాంపులను తనిఖీ చేయా లని సూచించారు. డిఎం అండ్‌హె చ్‌వో, ప్రోగ్రాం అధికారులు విస్తృ తంగా పర్యటిస్తూ క్యాంపుల నిర్వ హణను తనిఖీ చేయాలని సూచించారు. సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా క్యాంపులో పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో కంటే బృంధాల సంఖ్యను రెట్టింపు చేసినందుకు అధికంగా ప్రజలకు కంటి వెలుగు క్యాంపులు అందుబాటులో వచ్చేవిధంగా అధికారులు పనిచేయాలన్నారు. జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ మాట్లాడుతూ కంటి వెలుగు క్యాంపుల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతీ రోజు ఉదయం 8 గంటల వరకు తప్పనిసరిగా కంటి వెలుగు బృంధం సభ్యులు క్యాంపు ప్రదేశానికి చేరుకోవాలని సూచించారు. 30 వేల కళ్లద్దాలు వచ్చాయని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, డిఎస్పీ జీవన్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ధన్‌రాజ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత, మున్సిపల్ కమీషనర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- గౌరవ అధ్యక్షులు ఎ.ముత్యం రావు**

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు ఎరవెల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కమిటీ సమావేశం స్థానిక శాంతినగర్ సిఐటియు కార్యాలయంలో ఆరేపల్లి చంద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎ.ముత్యం రావు మాట్లాడారు. జిల్లాలోని సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలలో గత సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉన్న పెరిగి వేతనాల ఏరియర్స్ చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. పదే పదే అధికారులను కలిసి వినతులు అందజేసి, ఆందోళనలు నిర్వహించిన ఫలితం లేదని అన్నారు. ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్లతో ఫిబ్రవరి 1 నుంచి 28 వరకు దశలవారీగా పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. సమావేశంలో నాయకులు శ్రావణపల్లి వెంకటస్వామి, ఉపాధ్యక్షులు ఆరెపల్లి చంద్రయ్య, వడ్లకొండ రాజయ్య, మల్లారపు కొమురయ్య, సింగారపు గట్టయ్య, ఆరెపల్లి సురేష్, చిప్పకుర్తి చందు, శ్రావణ్ తదితరులున్నారు.

## శ్రీశ్రీ కళా వేదిక యువజనోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ

*జగిత్యాల,ప్రభాతవార్త :*



ఈనెల 22న హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు యూనివర్సీటీ హాల్లో జరిగే యువజన ఉత్సవానికి సంబంధించిన ప్రచార గోడ పత్రికను జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్‌చే ఆవిష్కరింబడింది. ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలని జగిత్యాల జిల్లా అని కళా సాంస్కృతిక రంగాల్లో అగ్రగామిక నిలిపేందుకు కవులందరూ కృషి చేయాలని కోరారు.ఎందుకు గాను జిల్లా అధికార యంత్రాంగం పక్షాన పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు,యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి చోళేశ్వర్ చారి,సంస్థ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు బావండ్లపెల్లి రవళి,జిల్లా ప్రధాన కార్యదర్శి రాజమౌళి,ఉపాధ్యాక్షులు కట్ట వేణు,ముఖ్య సలహాదారు డి.ప్రకాష్,సంద రాజేంధర్,కవులు,కళాకారులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిరుమలాపూర్, హిమ్మత్ రావుపేట గ్రామాలలో సంక్రాంతి సంబరాల్లో చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ పాల్గొన్నారు. తెలంగాణ లో పండుగలు ఆత్మీ యతల మధ్య జరుగు తాయని ఎమ్మెల్యే అన్నారు. పాతతరం ఆటలు సిర్రగోనే,గంగిరెద్దు ఆటలు, చిన్నపిల్లలతో ఆటలు ఆడి, గాలిపటాలు ఎగరేసి,ఉత్సహం నింపారు.ఈ కార్యక్ర మంలో తిర్మలాపూర్ సర్పంచ్ గంగుల పద్మ మల్లేషంయాదవ్, హిమ్మత్‌రావుపేట సర్పంచ్ కృష్ణరావు,సహకార బ్యాంక్ చైర్మన్ రాజనర్సింగారావు,పోలు రాజేంధర్,మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్,ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొలాపూరం రమేష్,పట్టణ అధ్యక్షుడు ప్రభుదాస్,ఎంపిటిసి బసవేణి మహేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ కొరండ్ల నరేంధర్ పాల్గొన్నారు.

## గ్రోమోర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*



జగిత్యాల రూరల్ మండలం సంగంపెల్లి గ్రామంలో జగిత్యాల కొరమాండల్ మన గ్రోమోర్ సెంటర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంత రం మన గ్రోమోర్ ఏరియా మేనేజర్ నరేష్,జగిత్యాల మేనేజర్ అనూక్,సిబ్బంది యాదగిరి, సందీప్ పాల్గొని విజేతలను అభినందించారు.ఈ సందర్భంగా మేనేజర్ అనూక్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ విధానం మన సంస్కృతిలో ఒక భాగమని,రైతులు మన గ్రోమోర్‌లో లభించే సేంద్రియ ఎరువులను ఉపయోగించుకోవాలని నేల ఆరోగ్యాన్ని సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లవ్వ-మల్లయ్య,రైతులు మీనయ్య,దేవేంధర్ గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం పరిశీలించిన అదనపు కలెక్టర్

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*



జగిత్యాల రూరల్ మండలం వంజరపల్లిలో కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించిన సదుపాయాలను పరిశీలించి,అధికారులకు తగు సూచనలు చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సూచనలు చేస్తూ ప్రజలకు అసౌకర్యం కలుగకుండా 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయాలని ఆ విధంగా ప్రతిరోజు 120 మందికి అనగా ఉదయం 60 మంది,సాయంత్రం 60 మంది హాజరు అయ్యే విధంగా ప్రణాళిక చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్,మండల ప్రత్యేక అధికారి రమేష్,ఎంపిడివో రాజేశ్వరి,ఎంపివో రవిబాబు,బంజరపల్లి సర్పంచ్,ఉప సర్పంచ్,గ్రామ పంచాయతీ సిబ్బంది,వైద్య సిబ్బంది,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పుడు ధరఖాస్తు అవమాన భారంతో యువకుడి ఆత్మహత్య

*చిగురుమామిడి, ప్రభాతవార్త*



తప్పుడు ధరఖాస్తు ఇచ్చిందనే అవమాన భారంతో తన కొడుకు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాధులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. వివరాల్లోకి వెళితే చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జెల్ల రాజు (34) (హైదరా బాద్‌లో ఎక్స్‌ప్రెస్ టీవీ ఛానలో పనిచేస్తున్న) అను యువకుడు తన ఇంటి ముందు ఉన్న జెల్ల భవాని అను మహిళ కొడుకు ఆధిత్యవర్ధన్ జెల్ల రాజు నన్ను చూసుకుంటూ తిట్టాడని తల్లి భవానికి చెప్పడంతో రాజు ఇంటి వద్దకు వచ్చిన జెల్ల భవాని నానాబూతులు తిట్టి అనంతరం పోలీస్‌స్టేషన్‌లో జెల్ల రాజుపై తప్పుడు ఫిర్యాధు చేసిందని, ఇట్టి తప్పుడు ఫిర్యాధు అవమాన భరించలేకనే తన కొడుకు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయాడని మృతుడి తండ్రి జెల్ల కొమురయ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాధులో పేర్కొన్నట్లు ఎస్సై దాస సుధాకర్ తెలిపారు.



గతంలో రెండు కుటుంబాలకు భూముల తగాదాలు ఉన్నాయని, నన్ను ఇదివరకు కూడా కొట్టారని, అప్పుడు వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేసినట్లు జెల్ల కొమురయ్య తెలిపాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## జగిత్యాల ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన వాహనాలకు వేలం

*జగిత్యాల,ప్రభాతవార్త :*

కరీంనగర్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు జగిత్యాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన 20 వాహనాలను తేది 2023 జనవరి 18 బుధవారం రోజున ఉదయం 11.00 గంటలకు జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించబడుతుందని,కావున ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని జగిత్యాల ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్.ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి యాగశాల పనుల పరిశీలన

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణ పరిధిలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ప్రతిష్ఠ, కళ్యాణోత్సవ యాగశాల పనులను వేద పండితులు డింగరి ప్రవీణాచార్యులు, ఫణి శర్మలు, కౌన్సిలర్లు భోగం సుగుణ (వెంకటేష్), దయ్యాల శ్రీనివాస్, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు ఆకుల మహేందర్, ఆకుల రాజేందర్, మాగంటి భాస్కర్, గట్టయ్య స్వామి, ముదాం తిరుపతి, బిట్ల చిరంజీవి, పంజాల అనిల్, ముదాం రవి, ఆకుల అఖిల్, వేముల అజయ్, ధరణి, సన్ని, జవాజీ ప్రశాంత్, గాజుల శివ, గుర్రపు శ్రీకాంత్, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**-- శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ ప్రతిష్ఠ ఆహ్వాన పత్రికల పంపిణీ...**

శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఈనెల 22 నుంచి 24 వరకు జరుగు ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి భక్తులు ఆలయ కమిటి సభ్యులు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు.

# మల్యాలలో 18 నుండి శ్రీ మార్కండేయ స్వామి దీక్షలు ప్రారంభం

మల్యాల, ప్రభాత వార్త:

శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి పురస్కరించుకుని ఈనెల 18 నుండి 29 వరకు 11 రోజులు శ్రీ మార్కండేయ స్వామి దీక్షలు చేపడుతున్నట్లు మల్యాలలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయం పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్ ఒక ప్రకటనలు తెలిపారు. మండల కేంద్రంలోని భక్త మార్కండేయ ఆలయంలో ఈనెల 24న భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా మార్కండేయ భక్తులు దీక్షలు స్వీకరిస్తారని ఆయన తెలిపారు. జయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయడంతో పాటుగా దీక్షలు స్వీకరించే భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామని ఆలయంలోని అర్చకులు శ్రీకాంత్‌ను సంప్రదించి దీక్షపరులు తమ వివరాలను తెలియజేయాలని కోరారు.

# శబరిమలలో రుద్రంగి గురుస్వామి సేవలు

రుద్రంగి, ప్రభాతవార్త :



కేరళలోని శబరిమల అయ్యప్ప సన్నిధిలో రుద్రంగి మండల కేంద్రానికి చెందిన చెలుకల తిరుపతి గురుస్వామి అయ్యప్ప దీక్షాపరులకు సేవ చేస్తూ తన సేవాభావాన్ని చాటుకున్నారు. 41 రోజుల కఠిన దీక్ష అనంతరం అయ్యప్ప దీక్షాపరులు శబరిమలకు అయ్యప్ప దర్శనం కోసం వెళ్తారు. ప్రతి సంవత్సరంలాగే ఈ యేడు కూడా రుద్రంగి మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి దాదాపు 250 మంది దీక్షాపరులు అయ్యప్ప స్వామి మకర జ్యోతి దర్శనానికి వెళ్లగా వారికి శబరిమలలో ఉండటానికి నివాసం, భోజన సౌకర్యాల ఏర్పాట్లపై అవగాహన కల్పిస్తూ పలువురికి సేవ చేస్తూ తన సేవాభావాన్ని చాటుకుంటున్నాడు. ఈ సందర్భంగా తిరుపతి ఫోన్‌లో మాట్లాడుతూ తను 25వ సారి అయ్యప్ప మాల ధరించినట్లు, ప్రతిసారి శబరిమల వెళ్తూ అయ్యప్పస్వామి అనుగ్రహంతో సేవ చేస్తున్నట్లు తెలిపారు. శబరిమల వెళ్లిన వారిలో ఎర్రం వెంకటేష్, లక్కాకుల అనంతచారి, టి.శశిధర్‌రావు, జి.మనిసాయి, పి.శ్రీనివాస్, కె.విఠల్, జి.మణి, ఎ.గంగనర్సయ్య తదితరులు ఉన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**- ఏర్పాట్లను పరిశీలించిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో, ఎంపిడివో, ఎంఆర్‌వో**

ముధోల్, ప్రభాతవార్త :



కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో ఇద్రిస్ ఘోరీ, ఎంపిడివో సురేష్ బాబులు సూచించారు. కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం మధ్యాహ్నం ముధోల్ మండల కేంద్రంలోని పశుపతినాథ్ ఆలయంలో కంటి వెలుగు కోసం చేస్తున్న ఏర్పాట్లను మండల అధికారులు, వైద్యులతో కలిసి పర్యవేక్షించారు. మండలంలోని అన్ని గ్రామాలలో జనవరి 18న కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానుందని, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ శ్యామ్‌సుందర్, మెడికల్ ఆఫీసర్ ఆకాష్, డా.అసర్ సిద్దిక్, డా.నరేష్, ప్రత్యేక అధికారి, మండల పంచాయతీ అధికారి అమీర్‌ఖాన్, స్థానిక సర్పంచ్ రాజేందర్, వెంకటాపూర్ ఉప సర్పంచ్ సంజీవ్, వైద్య అధికారులు , హెల్త్ సూపర్‌వైజర్ రోజా, కంటి వైద్యులు చెరుకు రాజ్యం, గ్రామీణ వైద్యులు మండల అధ్యక్షుడు డా.చాతరాజు, దుర్గప్రసాద్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలయ్యకు సన్మానం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని విస్డమ్ జూనియర్ కళాశాలలో ఇటీవల పెన్షనర్ల రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన కోడిగూటి మొగిలయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బెట రవీందర్ మాట్లాడుతూ.... ఉద్యోగులు, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని మొగిలయ్యకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షులు మోహన్ రావు, బిసి ఉద్యోగుల సంఘం నాయకులు బి. ప్రభాకర్, జి. లక్ష్మణ్ దాస్, టి. భావన, రుషి, కోమురెల్లి, శ్యామ్‌సుందర్, పెన్షనర్ల సంఘం సభ్యులు సురేందర్, చంద్రయ్య, మల్లయ్య, సాంబయ్య, రాజయ్య, మురళి, రాజేశ్వర్ రావు, రామ్‌చంద్రం, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి జ్ఞాపకార్థం అనాధ పిల్లలకు నిత్యవసర సరుకుల పంపిణీ

జమ్మికుంట, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణానికి చెందిన కొలనూరి మధు గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందగా, ఆదివారం ప్రథమ వర్ధంతి సందర్భంగా మృతుని డిగ్రీ క్లాస్ మిత్రబృందం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని స్పందన అనాధ ఆశ్రమంలోని అనాధ పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేసి, వారికి 30వేల రూపాయల విలువైన నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, బియ్యం, 25 బ్లాంకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం అజీమోద్దిన్, పులి అనిల్, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# రోళ్లవాగు ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యానికి ప్రభుత్వానిదే బాధ్యత

**అధికారుల నిర్లిప్తత,కాంట్రాక్టర్ నిర్లక్ష్యం శాపంగా మారింది**

**పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.20వేలు నష్ట పరిహారం అందించాలి**

**మత్స్యకారులకు ఒక్కో కుటుంబానికి రూ.లక్ష పరిహారం ఇవ్వాలి**

**రైతుల జీవితాలతో చెలగాటం ఆడుకోవద్దు**

**విలేకరుల సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

బీర్‌పూర్,ప్రభాతవార్త :



రోళ్లవాగు ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యానికి ప్రభుత్వానిదే బాధ్యతని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.బీర్‌పూర్ మండలం రేకులపల్లిలో సోమవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి రైతులు,కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ రోళ్లవాగు ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం జరగడం ప్రభుత్వానిదే బాధ్యతని,రోళ్లవాగు ఆయకట్టు కింద సాగు చేయని భూములను సర్వే చేయాలని,రైతులకు ఎకరానికి రూ.20వేలు పరిహారం అందించాలని,రోళ్లవాగు తెగిపోవడంతో కోట్లాది విలువైన మత్స్య సంపద కొట్టుకుపోయింది.కేంద్ర,రాష్ట్రాల సమన్వయ లోపంతో రైతులకు నష్ట పరిహారం అందలేదని, మత్స్య సంపద కొట్టుకుపోయి ఉపాధి కోల్పోయిన మత్స్యకారులకు ఒక్కో కుటుంబానికి రూ.1 లక్ష పరిహారంగా ఇవ్వాలని అన్నారు. బీర్‌పూర్ రాజుల చెరువును రోళ్లవాగు ప్రాజెక్టుగా,0.25 టిఎంసీ సామర్థ్యంతో ఎస్‌ఆర్‌ఎస్‌పి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా రూపొందించామని,2014 లో మొదటిసారి సిఎం కెసిఆర్ వచ్చినప్పుడు మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రతిపాదనలతో మంజూరు చేశారని,రోళ్లవాగును 2017లో రూ.60 కోట్లతో నవీకరణ పనులు చేపట్టగా,నాలుగేళ్ల గడుస్తున్నా పూర్తి కాలేదన్నారు. అధికారుల నిర్లిప్తత,కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు నిలిచిపోయాయని,రోళ్లవాగు ప్రాజెక్టు తెగిపోవడంతో వేలాది ఎకరాల్లో ఇసుక మేటలు వేసి పంట నష్టపోయారని, మత్స్య సంపద కొట్టుకు పోయి, మత్స్యకారులకు ఉపాధి కోల్పోయారని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ నష్ట పరిహారం ప్రతిపాదనలు పంపలేదని, కేంద్ర, రాష్ట్రాల సమన్వయ లోపంతో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసే కుంటూ రైతులను నష్టపరుస్తున్నారని, పునర్నిర్మాణం పనుల్లో జాప్యంతో వేలాది భూములు బీడు భూములుగా మారాయని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.జనవరి 5 తారీఖు నాటికే పనులు పూర్తి చేసి నీరందిస్తామని చెప్పడంతో రైతులు నార్లు పోసుకున్నారని, అధికారులు, నాయకులు తలో మాట చెబుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు.

**రైతులకు వాస్తవ పరిస్థితులను వివరించాలి...**

రైతుల జీవితాలతో చెలగాటం ఆడుకోవద్దు.... రోళ్లవాగు సామర్థ్యం 0.25 టిఎంసి నింపేందుకు 15 రోజులు పడుతుందని,నీరు ఎప్పుడు అందిస్తారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మంత్రి కొప్పుల ఈశ్వర్ జనవరి 15,అడిషనల్ కలెక్టర్ జనవరి 20కి అందిస్తామని చెప్పడంతో రైతులు నార్లు పోసుకొని నీళ్ల కోసం ఎదురు చూస్తున్నారని ఎమ్మెల్సీ అన్నారు.ప్రాజెక్టు నిర్మాణ జాప్యాన్ని,రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈనెల 23న బీర్‌పూర్‌లో రైతులతో మహాధర్నా చేపట్టనున్నామని ఎమ్మెల్సీ తెలిపారు.పార్టీలకు అతీతంగా రైతులు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి రామచంద్రరెడ్డి,వైస్ ఎంపిపి లక్ష్మణ్‌రావు,గొడిసెల జితేంధర్ యాదవ్,పాత రమేష్,భూమ్‌రావు, సంపత్,సింగిల్ విండో చైర్మన్ నవీన్‌రావు,జోగి రెడ్డి,అక్కినపెల్లి సంపత్ పాల్గొన్నారు.

# ఖమ్మం బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

*కోదాడ రూరల్, జనవరి 16 ప్రభాతవార్త*

ఈ నెల 18న ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయడంలో లారీ యజమానులు భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లారీ అసోసియేషన్ నాయకులు, ట్రాన్స్‌పోర్టు నిర్వాహకులచే ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వ ంలో కనీవిని ఎరుగని రీతిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగబోవు సభకు నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన



కార్యకర్తలను తరలించేందుకు అవసరమగు సుమారు 500 వాహనాలు ఏర్పాటు చేయాలని, బహిరంగ సభను విజయవంతం కావడంలో లారీ అసోసియేషన్ నాయకులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. లారీ యజమానులకు టిఆర్ఎస్ పార్టీ అండదండలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రామినేని శ్రీనివాసరావు, ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రామారావు, గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకట నారాయణ, కోదాడ అసోసియేషన్ అధ్యక్షుడు కనగాల నాగేశ్వరరావు, కార్యదర్శి టి. కృష్ణ, కొల్లు ప్రసాద్, కోశాధికారి ఎలగందుల నర్సయ్య, విలాసకవి నరసరాజు, దొంగరి శ్రీను, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వెంపటి మధు, చిలుకూరు అసోసియేషన్ నాయకుల పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

*మునగాల, జనవరి 16 ప్రభాతవార్త*

మునగాల మండల కేంద్రం నుండి గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం వరకు 18 కిలోమీటర్ల ఆర్అండ్‌బి రోడ్డు నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నిర్మాణం చేపడుతున్న రోడ్డు పనులను సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక దశాబ్దాల పోరాటాల ఫలితంగా రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని, ఇది పోరాట ఫలితమే అన్నారు. రోడ్డు విస్తరణ నిర్మాణ పనులు అధికార యంత్రాంగం నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు వేగవంతం చేయాలని కోరారు. నాలుగు



మండలాలు, 15 గ్రామాల ప్రజలకు నిత్యం రాకపోకలు జరుగుతాయన్నారు. మండలంలోని గణపవరం బ్రిడ్జి నిర్మానానికి అదనపు నిధులు కేటాయించి బ్రిడ్జి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నప్పుడు రోడ్డు పక్కన గల రైతులు, రోడ్డుపై ఉన్న గ్రామాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మన ఊరు – మన రోడ్డు అనే నినాదం ప్రజల చిరకాల కోరిక అని, అధికారులు వెంటనే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు, కొండమీది గోవిందరావు, మిట్టగణుపుల ముత్యాలు, నందిగామ సైదులు, రేఖ లింగయ్య, ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, శంభయ్య, ఇంటూరు హుస్సేన్, వొట్టెపు చిన్నసైదులు తదితరులు పాల్గొనా న్నరు.

# డంపింగ్ యార్డు తరలించాలని గ్రామస్తుల ధర్నా

*అనంతగిరి, జనవరి 16 ప్రభాతవార్త*

మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన కోదాడ మున్సిపాలిటీ డంపింగ్ యార్డును తరలించాలని గ్రామస్తులు ధర్నా చేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత 11 సంవత ్సరాల క్రితం కోదాడ మండలంలో గల వెంకట్రాంపురం శివారులోని నిర్మానుష్య ప్రాంతంలో మున్సిపాలిటీ వారు డంపింగ్ యార్డును ఏర్పాటు చేసి మున్సిపాలిటీ చెత్త చెదారంను డంప్ చేస్తున్నారు. గత కొంత కాలంగా డంపింగ్ యార్డును తరలించాలని, డంపింగ్ యార్డు ద్వారా వచ్చే దుర్వాసనను భరించలేకపోతునా ్నమని గ్రామస్తులు ఆందోళన చేపట్టినప్పటికీ అధికారులు అంటీ ముట్టనట్లుగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో మున్సిపాలిటీ శానిటేషన్ అధికారి



యాదగిరి, స్థానిక ఎస్ఐ అయిలయ్య సమక్షంలో కాంపా ౦డ్ వాల్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డంపిండ్ యార్డును వేరే ప్రదేశానికి తరలించాలని పలువురు కోరుతున్నారు.

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

*నడిగూడెం, జనవరి 16 ప్రభాతవార్త*



కామ్రేడ్ మల్లు స్వరాజ్యం స్మారక క్రీడోత్సవాల్లో భాగంగా మండలంలోని బృందావనపురం గ్రామంలో డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ పోటీ లను ప్రారంభించి మాట్లాడారు. మహిళల సమస్యలపై స్వరాజ్యం ఎంత గానో పోరాడిందని, ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ముగ్గుల పోటీ విజయవంతానికి సహకరించిన మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు యల్లయ్య, రాం బాబు, అంజి, బ్రహ్మయ్య, బాలకృష్ణ, వేలాద్రి, శ్రీను, శంకర్, శ్రీకాంత్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ

*నడిగూడెం, జనవరి 16 ప్రభాతవార్త*

మండలంలోని సిరిపురం గ్రామంలో ప్రధాన మంత్రి దిశ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులకు కంప్యూటర్‌పై అవగాహన కల్పించి పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కంప్యూటర్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. నేటి సమాజంలో కంప్యూటర్ ప్రాధాన్యత పెరుగుతున్నందున ప్రతి ఒక్కరు నైపుణ్యాలను కలిగి ఉండాలన్నారు. వల్లాపురం, కేశవాపురం విద్యారు ్థలు కూడా అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌సి సెంటర్ నిర్వాహకులు మేకల నాగరాజు, కార్యదర్శి రాంపల్లి సతీష్‌కుమార్, బుచ్చిరాములు, మొక్కా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బాలకోటేశ్వరస్వామి ఆలయంలో రుద్రాభిషేకం

*నడిగూడెం, జనవరి 16 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వల్లాపురం శ్రీ బాలకోటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఏకవార రుద్రాభిషేక కార్యక్రమాలు ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఆలయ అర్చకులు ఎంతో నిష్టతో రుద్రాభిషేక కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నుల విందుగా తిలకించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లెబోయిన అంజియాదవ్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేసా ్తనన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, వంగవీటి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ చైర్మన్ అర్వపల్లి నాగేశ్వరరావు, ధర్మకర్త యేలేటి వెంకటేశ్వరరెడ్డి, సభ్యులు సైదులు, అచ్చిరెడ్డి, వెంకట్రాములు, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ సేవలు

*కోదాడ రూరల్, జనవరి 16 ప్రభాతవార్త*



జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ పేరిట చేసు ్తన్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక శనగల రాధాకృష్ణ స్వచ్ఛంధ సంస్థలో జయవరపు పరమేశ్వరి జయంతి సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. మంచితనానికి, మానవత్వానికి నిదర్శనంగా ఉంటూ అందరినీ కలుపుకుపోతే ఆదర్శప్రాయంగా ఉండే పరమేశ్వరి అతి తక్కువ వయస్సులోనే మన నుండి దూరం కావడం వారి కుటుంబ సభ్యులతో పాటు తమకు వ్యక్తిగతంగానూ తీరని భాదను కలిగించిం దన్నారు. ఆమె మృతి చెంది మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పరమేశ్వరి ఫౌండేషన్ పేరిట అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆమె పేరును కలకాలం ప్రజల్లో నిలుపుతున్నందుకు తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు జయవరపు నరేందర్, దేవరం శ్రీనివాస్‌రెడ్డి, కొల్లు రంగారావు, అనాధాశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు

*అనంతగిరి, జనవరి 16 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో గత నాలుగు రోజులుగా నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న కత్రం ప్రీమియర్ లీగ్ పోటీలు సోమవారంతో ముగిశాయి. ఈ పోటీల్లో మొదటి బహుమతిని కోదాడ, ద్వితీయ బహుమతి సాలార్జంగ్‌పేట, తృతీయ బహుమతి కోమర బండ టీమ్‌లు గెల్చుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ వేముల వెంకటేశ్వర్లు, రంగారెడ్డి, ఈదుల కృష్ణయ్య, గునుకుల స్వరూపారెడ్డి, సత్యనారాయణరెడ్డి, సుంకర పుల్లారావు, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, సీతారాంరెడ్డి, బాబూజిరెడ్డి, కత్రం చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కత్రం శ్రీకాంత్‌రెడ్డి, కత్రం కిరణ్‌కుమార్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, రాజారెడ్డి, వేనేపల్లి నరేష్, వెంకటప్పయ్య, దార్ల వెంకటేశ్వర్లు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.